


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:34 THURSDAY,JULY 2,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :34 గురువారం, జూలై 2, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




2

## ఆదాయ సమీకరణపై సీరియస్‌గా ఫోకస్ పెట్టండి..

# ట్రాఫిక్ సిగ్నల్స్.. హైదరాబాద్‌కు సరికొత్త టెక్నాలజీ..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే అనలాగ్ వ్యవస్థాపకుడు అలెక్స్ కిప్‌మాన్, MEIL ఎండీ పి. కృష్ణారెడ్డిలతో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఒప్పందం కుదుర్చు కున్నారు హైదరాబాద్‌ను అత్యాధునిక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఈ నేపథ్య ంలోనే తాజాగా ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి మిగతా2లో



# నేడే క్యాబినెట్ భేటీ...

## చరిత్ర సృష్టించనున్న సీఎం రేవంత్ రెడ్డి!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వీటిపై కీలక నిర్ణయాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ తొలి కాగిత రహిత (ఈ-క్యాబినెట్) సమావేశం జులై 2న జరిగింది. డిజిటల్ పాలన దిశగా ఈ సమావేశం ఒక ముఖ్య మిగతా2లో



2

# ఆర్మీ కొత్త చీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్ బాధ్యతలు..

**భారత సైన్యం 31వ అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.**

- జనరల్ ఉపేంద్ర ద్వివేది నుంచి ధీరజ్ సేథ్ బాధ్యతల స్వీకరణ
- 'విజయ్' నినాదంతో తన ప్రాధాన్యతలను ప్రకటించిన కొత్త చీఫ్
- నిఘా, ఆవిష్కరణలు, ఆత్మనిర్భరత, యోధుల సంక్షేమమే లక్ష్యమని వెల్లడి
- దేశ రక్షణకు సైన్యం ఎల్లప్పుడూ సిద్ధమని హామీ

# అక్రమ వలసలు, జనాభా మార్పులపై కేంద్రం ఫోకస్..



అమిత్ షా కీలక ఆదేశాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మతపరమైన మార్పులు, ఇతర అసాధారణ కారణాల వల్ల చోటుచేసుకుంటున్న జనాభా మార్పులను అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ త్వరలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పర్యటించనుంది. జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నవ్లేకర్ నేతృత్వంలోని ఈ కమిటీ క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించి, మిగతా2లో



2

## ఓర్చుకోలేక బీజేపీ నేతలు మూర్ఖపు విమర్శలు చేస్తున్నారు

-తెలంగాణలో రాముడి ఆదర్శ పాలన సాగుతోందన్న మల్లు రవి

-అయోధ్య రాముడి సొమ్మును బీజేపీ దిగమింగిందని ఆరోపణ

-రాహుల్ ప్రధాని కావడం ఖాయమని ధీమా




## ప్రభుత్వ ఆస్పత్రుల్లో పీపీపీ మోడల్

### ఉచిత టెస్టులకు సరికొత్త ప్రణాళిక

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య పరికరాల నిర్వహణ సమస్యలకు పరిష్కారంగా తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడల్‌ను పరిశీలిస్తోంది. ఈ విధానంలో సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్‌రే, రక్తపరీక్షల వంటి డయాగ్నస్టిక్ సేవలను ప్రైవేట్ సంస్థలు నిర్వహించగా, రోగులకు పరీక్షలు ఉచితంగా అందించి ఖర్చును ప్రభుత్వం భరించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. దీంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన నిర్ధారణ సేవలు నిరంతరాయంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. మిగతా2లో

# హైటెక్ డ్రోన్ పోలీసింగ్..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోలీసులు హైటెక్ డ్రోన్ పోలీసింగ్‌ను మరింత విస్తృతంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. గంజాయి మిగతా2లో



2

# సింధు జలాల వివాదం

**ఏకపక్ష చర్యలు వద్దంటూ భారత్‌కు పాక్ హెచ్చరిక**

పాకిస్థాన్‌కు సింధు నది జీవనాధారం అన్న బిలావల్ భుట్టో

ఏకపక్షంగా ఒప్పందాన్ని రద్దు చేయలేరన్న పాక్ ఉప ప్రధాని

2025 పహల్గామ్ దాడి తర్వాత ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్

సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని పాకిస్థాన్ భారత్‌ను హెచ్చరించింది.



## హైదరాబాద్ మణికొండలో ఈగల్ టీమ్ ఆకస్మిక దాడులు

**తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలోని మణికొండలో మాదకద్రవ్యాల నిరోధక విభాగానికి చెందిన 'ఈగల్ టీమ్' బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో భాగంగా ఓ ప్రైవేట్ హోటల్‌లో బస చేసిన వ్యక్తిని హ్యాష్ ఆయిల్ (లిక్విడ్ గాంజా) విక్రయిస్తుండగా అధికారులు రెడ్ 2లో

# కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ..

కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై అభ్యంతరం

కేంద్ర ఎన్నికల సంఘానికి దాదాపు 700 అభ్యంతరాలు

ఫిర్యాదు చేసిన వారిలో అత్యధికం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలే

అభ్యంతరాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్న ఈసీ




**తెలంగాణ పత్రిక :** కల్వకుంట్ల కవిత స్థాపిం చిన నూతన రాజకీయ పార్టీ పేరుపై సందిగ్ధత కొనసాగుతోంది. ఆమె ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై కేంద్ర 2లో

# పాలనపై చర్చకు సిద్ధం.. తేదీ చెప్పండి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్

కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటన

తేదీ, సమయం ఖరారు చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేసిన కేటీఆర్



2

# బండి భగీరథ్ పోక్సో కేసు..

- బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ
- బాధితురాలి వాదన వినేందుకు ఆమెకు నోటీసులు జారీ
- కేసు విచారణను ఎల్లుండికి వాయిదా వేసిన హైకోర్టు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నినాదం



## ఆర్మీ కొత్త చీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్ బాధ్యతలు

భారత సైన్యం 31వ అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. పదవీ విరమణ చేసిన జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో ఆయన ఈ బాధ్యతలను స్వీకరించారు. ఈ నియామకం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ.. విధి, గౌరవం, దేశమే ప్రథమం అనే ఆదర్శాలకు కట్టుబడి సైన్యాన్ని నడిపిస్తానని స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన జాతీయ యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం సౌత్ బ్లాక్‌లో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తన తండ్రి, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కేఎం సేథ్‌కు ఆయన సెల్యూట్ చేయడం, ఆయన సోదరుడు రియర్ అడ్మిరల్ రజ్నీష్ సేథ్ ఆయనకు సెల్యూట్ చేయడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా జనరల్ సేథ్ మాట్లాడుతూ.. 'విజయ్' అనే నినాదంతో తన ప్రాధాన్యతలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. సరిహద్దుల్లో నిరంతర నిఘా , వినూత్న ఆవిష్కరణలు ,వైమానిక-నౌకాదళాలతో సమన్వయం , ఆత్మనిర్భరత, సైనికుల సంక్షేమానికి అగ్ర ప్రాధాన్యం అనే ఐదు అంశాలే తన లక్ష్యాలని వివరించారు. భారత సైన్యానికి నాయకత్వం వహించే గౌరవం, బాధ్యతను అప్పగించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడేందుకు సైన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని దేశ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ సాయుధ బలగాల కోసం ఇచ్చిన 'జై' మంత్రమే తన 'విజయ్' ప్రాధాన్యతలకు పునాది అని, ఇది తమను విజయం వైపు నడిపిస్తుందని జనరల్ సేథ్ పేర్కొన్నారు.

## ఆదాయ సమీకరణపై సీరియస్‌గా ఫోకస్ పెట్టండి

బుధవారం ఎమ్‌సీఆర్ హెచ్‌ఆర్‌డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ ఏర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్ల సామర్థ్యాన్ని మరింత మెరుగు పరుచుకోవాలని సీఎం సూచించారు. AI టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్ధిదారుల జాబితాను డీబీటీ కి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచనలు చేశారు. ఊహాజనిత బడ్జెట్ కాదని.. వాస్తవిక ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఓర్చుకోలేక బీజేపీ నేతలు మూర్ఖపు విమర్శలు చేస్తున్నారు

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సర్వజన సంక్షేమమే ధ్యేయంగా దూసుకుపోతుంటే, ఓర్వలేక బీజేపీ నేతలు మూర్ఖపు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో ఉనికి కోసం ఆరాట పడుతున్న బీజేపీ... దేశంలో అత్యంత అవినీతి, నియంతృత్వ ధోరణులతో ఒక 'రావణాసుర పాలన' సాగిస్తోందని మల్లు రవి ధ్వజమెత్తారు. ఇటీవల తెలంగాణలో పర్యటించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటన ఒక 'అట్టర్ ఫ్లాప్ షో' అని ఎద్దేవా చేశారు. ఇక్కడ కాంగ్రెస్‌ను గద్దె దించడం ఎవరి వల్లా కాదని, తెలంగాణ సమాజం మత విద్వేష రాజకీయాలను ఎన్నటికీ ఆదరించదని స్పష్టం చేశారు. అయోధ్య రాముడి పేరుతో 40 ఏళ్లుగా రాజకీయం చేస్తున్న బీజేపీ... చివరకు ఆ దేవుడి సొమ్మును కూడా వదలకుండా మింగేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. స్వయంగా యూపీలోని అయోధ్య వాసులే ఆ పార్టీ అవినీతిపై ఆగ్రహంతో ఉన్నారని, దేశంలో కమలం పార్టీకి కాలం చెల్లిందన్నారు. విభజన రాజకీయాలు చేస్తున్న బీజేపీకి రాబోయే సార్వత్రిక ఎన్నికలే చివరివని, త్వరలోనే దేశం 'బీజేపీ ముక్త్ భారత్' కాబోతుందని జోస్యం చెప్పారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీయడం, రాహుల్ గాంధీ ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు.

## బండి భగీరథ్ పోక్సో కేసు..

పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తనపై నమోదు చేసిన కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, ఎలాంటి తప్పూ చేయలేదని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తున్నానని భగీరథ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. అయితే బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే ముందు బాధితురాలి వాదన కూడా వినాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని బాధితురాలికి నోటీసులు జారీ చేసింది. అనంతరం కేసు తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది. మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో బండి భగీరథ్‌పై మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. అనంతరం పరారైన అతణ్ని మే 16న పోలీసులు అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. ఇంజినీరింగ్ పరీక్షలు రాసేందుకు వీలుగా ఈ నెల 20 నుంచి 24 వరకు మధ్యంతర బెయిల్ మంజూరైంది. గడువు ముగియడంతో గత వారం మళ్లీ చర్లపల్లి జైలుకు తరలించారు.

## హైదరాబాద్ మణికొండలో ఈగల్ టీమ్ ఆకస్మిక దాడులు

తమకు అందిన సమాచారం మేరకు మణికొండ పరిధిలోని సదరు ప్రైవేట్ హోటల్‌పై ఈగల్ టీమ్ సభ్యులు ఒక్కసారిగా మెరుపు దాడులు చేశారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. నిందితుడి నుంచి 9 గ్రాముల లిక్విడ్ హ్యాష్ ఆయిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ నిందితుడితో పాటు సీజ్ చేసిన హ్యాష్ ఆయిల్‌ను స్థానిక నార్సింగి పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ వ్యక్తి డ్రగ్స్ విక్రేతా? లేక ఏజెంటా? అనే కోణంలో నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హ్యాష్ ఆయిల్ ఎక్కడి నుంచి నగరానికి తీసుకొచ్చారు? దీని వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులు ఎవరు? ఐటీ కారిడార్‌లోని ఎవరెవరికి దీనిని సరఫరా చేస్తున్నారు? అనే అంశాలపై నిందితుడిని పోలీసులు విచారిస్తున్నారు. నగరంలో డ్రగ్స్ నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు నిఘా మరింత కఠినతరం చేసినట్లు అధికారులు తెలిపారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్.. హైదరాబాద్‌కు సరికొత్త టెక్నాలజీ..

పెవిలియన్‌లో అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మెగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ పి. కృష్ణారెడ్డితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమై భవిష్యత్ మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిష్కారాలపై చర్చించారు. నగరంలో అనలాగ్, ఎంఈఐఎల్ సంయుక్తంగా చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని సంస్థల ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నెక్స్ట్ జనరేషన్ ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలపై తమ ప్రణాళికలను వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను కూడా సమావేశంలో ప్రదర్శించారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సేవలు, పట్టణ పాలనను మరింత సమర్థవంతంగా మార్చేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా వినియోగించవచ్చో వివరించారు. సెన్సర్లు, రోబోటిక్స్, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాంల వినియోగంతో ట్రాఫిక్ రద్దీని ముందుగానే గుర్తించడం, సిగ్నళ్లను ఆటోమేటిక్‌గా నియంత్రించడం, నీటి లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టడం, విద్యుత్ వినియోగాన్ని అవసరానికి అనుగుణంగా నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు వేగంగా మార్గం కల్పించడం వంటి కాగ్నిటివ్ సిటీ పరిష్కారాలను సంస్థలు వివరించాయి. వేగంగా విస్తరిస్తున్న నగరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళిక, ప్రభుత్వ సేవల సామర్థ్యాన్ని పెంచడం, పౌరులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని సంస్థలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. హైదరాబాద్ నగరం లోని అన్ని ట్రాఫిక్ సిగ్నళ్లను ఒకే వ్యవస్థలో అనుసంధానం చేయాలని, ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నళ్లు స్వయంచాలకంగా పనిచేసే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. అలాగే వాతావరణ పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకుని ట్రాఫిక్ నిర్వహణను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు సమావేశం అనంతరం ముఖ్యమంత్రి సమక్షంలో అనలాగ్, ఎంఈఐఎల్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడం, ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడంలో ఈ భాగస్వామ్యం కీలకంగా మారనుందని ప్రభుత్వం తెలిపింది

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో పీపీపీ మోడల్.. ఉచిత టెస్టులకు సరికొత్త ప్రణాళిక

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య పరికరాల నిర్వహణ సమస్యలకు పరిష్కారంగా తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడల్‌ను పరిశీలిస్తోంది. ఈ విధానంలో సీటీ స్కాన్, ఎంఆర్‌ఐ, ఎక్స్‌రే, రక్తపరీక్షల వంటి డయాగ్నస్టిక్ సేవలను ప్రైవేట్ సంస్థలు నిర్వహించగా, రోగులకు పరీక్షలు ఉచితంగా అందించి ఖర్చును ప్రభుత్వం భరించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. దీంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన నిర్ధారణ సేవలు నిరంతరాయంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య పరికరాల కొనుగోలు, నిర్వహణలో వస్తున్న ఇబ్బందులను అధిగమించేందుకు తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానాన్ని పరిశీలిస్తోంది. పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడల్ ద్వారా సీటీ స్కాన్, ఎంఆర్‌ఐ, ఎక్స్‌రే, రక్తపరీక్షల వంటి డయాగ్నస్టిక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ప్రతిపాదనపై కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రులకు అవసరమైన వైద్య పరికరాలను టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. గ్యారంటీ కాలం ముగిసిన తర్వాత నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల అనేక యంత్రాలు పనికిరాకుండా పోతున్నాయి. దీంతో రోగులు ప్రైవేటు డయాగ్నస్టిక్ కేంద్రాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రతిపాదిత పీపీపీ విధానంలో యంత్రాలను ప్రైవేట్ సంస్థలే ఏర్పాటు చేస్తాయి. వాటి నిర్వహణ, విడిభాగాల మార్పు, అవసరమైన రియాజెంట్లు, ఇతర వినియోగ వస్తువులన్నింటినీ అదే సంస్థలు చూసుకుంటాయి. ప్రభుత్వం ఆస్పత్రిలో అవసరమైన స్థలం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు మాత్రమే కల్పిస్తుంది. ప్రభుత్వ వైద్యుడు సూచించిన పరీక్షలను రోగులు అదే ఆస్పత్రిలో చేయించుకోవచ్చు. పరీక్షలకు రోగుల నుంచి డబ్బు వసూలు చేయకుండా, ఆయా పరీక్షల ఖర్చును ప్రభుత్వం నేరుగా నిర్వహణ సంస్థలకు చెల్లించే విధానాన్ని అమలు చేసే అవకాశాన్ని పరిశీలిస్తోంది. ఈ విధానం అమలైతే యంత్రాలు చెడిపోవడం వల్ల సేవలు నిలిచిపోవడం, రోగులను బయట ప్రైవేట్ కేంద్రాలకు పంపించడం వంటి సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని వైద్య వర్గాలు భావిస్తున్నాయి. అలాగే ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన నిర్ధారణ సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. దేశంలోని పలు రాష్ట్రాలు ఇప్పటికే ఇలాంటి పీపీపీ విధానాన్ని అమలు చేస్తున్నాయి. మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఈ మోడల్ ద్వారా డయాగ్నస్టిక్ సేవలు అందిస్తున్నారు. కొన్ని చోట్ల స్వల్ప యూజర్ ఛార్జీలు ఉండగా, పేద కుటుంబాలకు ప్రత్యేక కార్డుల ద్వారా ఆ భారం కూడా ప్రభుత్వాలే భరిస్తున్నాయి.

# నేడే క్యాబినెట్ భేటీ.. చరిత్ర సృష్టించనున్న సీఎం రేవంత్ రెడ్డి!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ తొలి కాగిత రహిత (ఈ-క్యాబినెట్) సమావేశం జులై 2న జరిగింది. డిజిటల్ పాలన దిశగా ఈ సమావేశం ఒక ముఖ్య అడుగు. హైదరాబాద్ మెట్రో విస్తరణ, వీబీ-గ్రామ్ పథకం అమలు, వానాకాలం సాగు ప్రణాళికలు, ఉద్యోగుల బదిలీలు, సిగ్ హౌసింగ్ ప్రాజెక్టుపై క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం (జులై 2) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరగనుంది. రాష్ట్రంలో తొలి కాగిత రహిత (ఈ-క్యాబినెట్) సమావేశంగా దీనిని నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గత మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఇకపై క్యాబినెట్ సమావేశాలను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి సహా మంత్రులందరికీ ట్యాబ్‌లు అందజేశారు. ఇటీవల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజుకు కూడా ఇదే తొలి మంత్రివర్గ సమావేశం కానుంది.ఈ సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు సంబంధించిన తాజా పరిణామాలు, తదుపరి కార్యాచరణపై చర్చ జరిగే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం, ప్రాజెక్టు పురోగతిపై మంత్రివర్గం కీలకంగా సమీక్షించే అవకాశం ఉందని సమాచారం. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా కేంద్రం తీసుకొచ్చిన వీబీ జీ-రామ్ పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలా లేదా అనే అంశంపైనా మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ పథకంలోని కొన్ని నిబంధనలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ చర్చకు ప్రాధాన్యం ఏర్పడింది. వానాకాలం సాగు, విత్తనాలు, ఎరువుల సరఫరా, పంటల వైవిధ్యం, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే చర్యలపై కూడా మంత్రివర్గం చర్చించనుంది. ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహకాలు కల్పించాలన్న వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రతిపాదనలను కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య స్థానికత ఉన్న ఉద్యోగుల పరస్పర అంతర్రాష్ట్ర బదిలీలపై కూడా మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతో పాటు హైదరాబాద్ కోర్ అర్బన్ ప్రాంతంలో ప్రతిపాదిత ఎస్ఐజీ హౌసింగ్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాలు, డిజైన్లు, విధివిధానాలకు కూడా ఆమోదం తెలిపే అవకాశముందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. డిజిటల్ పాలన దిశగా ప్రభుత్వం వేస్తున్న మరో అడుగుగా భావిస్తున్న ఈ తొలి ఈ-క్యాబినెట్ సమావేశంలో పలు కీలక విధాన నిర్ణయాలు వెలువడే అవకాశంపై రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# అక్రమ వలసలు, జనాభా మార్పులపై కేంద్రం ఫోకస్.. అమిత్ షా కీలక ఆదేశాలు

మతపరమైన మార్పులు, ఇతర అసాధారణ కారణాల వల్ల చోటుచేసుకుంటున్న జనాభా మార్పులను అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ త్వరలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పర్యటించనుంది. జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నవ్లేకర్ నేతృత్వంలోని ఈ కమిటీ క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించి, జనాభా మార్పుల కారణాలను విశ్లేషించనుంది. కమిటీ వ్యూహాలు, కార్యాచరణపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశమై చర్చించింది. దేశంలో అక్రమ వలసలు, అసాధారణ కారణాల వల్ల సంభవిస్తున్న జనాభా మార్పుల పై క్షేత్ర స్థాయి అధ్యయనం చేయడానికి ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ త్వరలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పర్యటించనుంది. ఈ మేరకు ఈ అత్యున్నత స్థాయి కమిటీ చైర్మన్ జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నవ్లేకర్ (రిటైర్డ్) నేతృత్వంలోని బృందం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి తమ వ్యూహాలు, భవిష్యత్ కార్యాచరణపై వివరాలను అమిత్ షాకు తెలియజేసింది. రాష్ట్ర ఈ కమిటి రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనా యంత్రాంగాల నుంచి క్షేత్రస్థాయి వివరాలు, జనాభా మార్పులకు సంబంధించి స్థానిక అభిప్రాయాలను నేరుగా సేకరించనుంది.ఈ పర్యటనలను మరింత సమర్థవంతంగా చేయడానికి సంబంధిత సమాచారాన్ని ముందుగానే స్వీకరించేందుకు వివరణాత్మక ప్రశ్నావళి సిద్ధం చేసినట్లు కమిటీ హోం మంత్రికి తెలియజేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలతో కూడా సంప్రదింపులు జరిపేందుకు ప్రణాళికలు ఉన్నట్లు వెల్లడించింది. కమిటి వ్యూహాన్ని అభినందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కమిటీ కార్యకలాపాలకు అన్ని విధాలైన సహాయ సహకారాలు అందించాలని హోం కార్యదర్శికి సూచించారు. అలాగే కమిటీ తన సిఫార్సులను కేంద్రానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించారు. 2025 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉన్నత స్థాయి జనాభా మిషన్‌ను ప్రకటించారు.దీని కింద అక్రమ వలసలు, మతపరమైన మార్పులు ఇతర అసాధారణ కారణాల వల్ల ఏర్పడుతున్న జనాభా మార్పులను శాస్త్రీయంగా అధ్యయనం చేసి, తగిన విధానాలు, శాసనాలు పరిపాలనా చర్యలను సూచించేందుకు కేంద్ర హోంశాఖ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ చైర్మన్ గా జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నవ్లేకర్ (రిటైర్డ్) సభ్యులుగా జనగణన కమిషనర్, దుర్గా శంకర్ మిశ్రా (రిటైర్డ్ IAS), బాలాజీ శ్రీవాస్తవ (రిటైర్డ్ IPS), డాక్టర్ షమికా రవి (పీఎంఈఏసీ సభ్యురాలు)ఉన్నారు. ఈ కమిటీ దేశ వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న జనాభా మార్పులను ఖచ్చితంగా అంచనా వేసి, వాటి కారణాలను విశ్లేషించి, భవిష్యత్తు కోసం సమగ్ర సిఫార్సులు కేంద్రప్రభుత్వానికి చేయనుంది.కమిటి సిఫార్సులకు అనుగుణంగా దేశంలో అక్రమ వలసలు, అసాధారణ కారణాల వల్ల సంభవిస్తున్న జనాభా మార్పులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

## హైటెక్ డ్రోన్ పోలీసింగ్..

సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో కొంతమంది యువకులు గుంపులుగా చేరి గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో పోలీసులు కొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా అనుమానాస్పద ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అనుమానితుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. తాజాగా డ్రోన్ నిఘాలో భాగంగా ఓ ఆటోలో కూర్చుని గంజాయి సేవిస్తున్న కొందరు యువకులు పోలీసుల దృష్టికి వచ్చారు. డ్రోన్ ద్వారా అందిన ప్రత్యక్ష దృశ్యాలను పరిశీలించిన అధికారులు వెంటనే సంబంధిత పోలీసు బృందాలకు సమాచారం అందించారు. అలర్ట్ అయిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గంజాయి సేవిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నారు. సాధారణంగా గుర్తించడం కష్టమయ్యే ప్రాంతాల్లో కూడా డ్రోన్ గస్తీ వల్ల నిఘా సాధ్యమవుతోందని అధికారులు చెబుతున్నారు. చెరువులు, పార్కులు, ఖాళీ ప్రదేశాలు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తున్నారు. మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన మల్కాజిగిరి పోలీసులు, డ్రోన్ టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగిస్తూ నేర నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేస్తున్నారు. గంజాయి విక్రయం, వినియోగం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో మరిన్ని ప్రాంతాలకు డ్రోన్ నిఘాను విస్తరించే యోచనలో పోలీసులు ఉన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజా భద్రత పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసులు స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీల రద్దు కోసమే 'పీఎం శ్రీ': సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై1

దమ్మపేట: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న పలు రకాల సేవలను దూరం చేయడమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'పీఎం శ్రీ' పథకాన్ని తీసుకువచ్చిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ విమర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాలను రద్దు చేయడమే మోదీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ చర్యలను ప్రజలంతా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ?మంగళవారం మండల వ్యాప్తంగా నిర్వహించిన అంగన్‌వాడీ సర్కిల్ సమావేశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మానవ అభివృద్ధిలో అంగన్‌వాడీల పాత్ర కీలకం ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా టీచర్లు, హెల్పర్లు చేసిన




కృషి ఫలితంగా దేశంలో పోషకాహార లోపం తగ్గిందని గుర్తుచేశారు. అలాగే: అక్షరాస్యత శాతం పెరిగింది. రక్తహీనత, పోలియో నిర్మూలన సాధ్యమైంది. మానవ అభివృద్ధి సూచీలో మన దేశాన్ని ముందుంచడంలో అంగన్‌వాడీల పాత్రను పలు అంతర్జాతీయ సంస్థలు సైతం ప్రశంసించాయి. లనిధుల దారిమళ్లింపుపై మండిపాటు ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఐసీడీఎస్ కు బడ్జెట్‌లో కోత విధించి, ఆ నిధులను కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకానికి దారిమళ్లించిందని అర్జున్ మండిపడ్డారు. ప్రస్తుతం ఈ కొత్త పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ఊరికి దూరంగా ఉండటం, తదితర కారణాల వల్ల ప్రజలు తమ పిల్లలను ఆ పాఠశాలలకు పంపించడం లేదని పేర్కొన్నారు. ఐక్య పోరాటాలకు పిలుపు 'పీఎం శ్రీ' బాధ్యతలను అంగన్‌వాడీ కేంద్రాలకే అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వ్యవస్థను బలహీనపరిచే ఈ పీఎం శ్రీ పథకాన్ని రద్దు చేసేంత వరకు అంగన్‌వాడీ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, సూరమ్మ, జ్యోతి, కృప, శాంతి, కృష్ణవేణి, భద్రమ్మ, శ్రీదేవి, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అవగాహన లోపంతో జిల్లా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు


-7.12 లక్షల మంది ఓటర్లున్న జగిత్యాల జిల్లాలో గందరగోళం.
-బీఎల్ఏలు, బీఎల్ఓలకూ స్పష్టమైన మార్గదర్శకాలు కరువు.

జగిత్యాల జిల్లా , తెలంగాణ పత్రిక, జూలై 1 :

ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అవగాహన లోపం కారణంగా 7,12,710 మంది ఓటర్లున్న జగిత్యాల జిల్లాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడంతో అయోమయం నెలకొన్నట్లు తెలుస్తోంది. 2024 ఓటర్ల జాబితా ప్రకారం కోరుట్ల నియోజకవర్గంలో 2,45,298 మంది, జగిత్యాల నియోజకవర్గంలో 2,36,675 మంది, ధర్మపురి నియోజకవర్గంలో 2,30,786 మంది ఓటర్లు ఉన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో పాటు, పలు ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా పూర్తి స్థాయి మార్గదర్శకాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. దీంతో




దరఖాస్తుల నింపడం, అవసరమైన పత్రాల సమర్పణ, కుటుంబ సభ్యుల వివరాల నమోదు, ఓటరు వివరాల ధృవీకరణ, సందేహాల నివృత్తి వంటి అంశాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించకపోవడంతో ప్రతిరోజూ అనేక మంది ఓటర్లు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఒకే అంశంపై వేర్వేరు సూచనలు అందుతున్నాయని, దీనివల్ల గందరగోళం మరింత పెరుగుతోందని ప్రజలు పేర్కొంటున్నారు.జిల్లాలోని



మూడు నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా సాగాలంటే ఎన్నికల శాఖ వెంటనే గ్రామ, వార్డు, మండల స్థాయిలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని, బీఎల్ఓలు, బీఎల్ఏలకు సమగ్ర శిక్షణ ఇవ్వాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను వెంటనే నివృత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఓటరు హక్కును పరిరక్షించాలంటే ఎస్ఐఆర్‌పై ప్రతి ఓటరికి, ప్రతి బీఎల్ఓకు, ప్రతి బీఎల్ఏకు స్పష్టమైన అవగాహన కల్పించడం అత్యవసరమని జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 07 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 948.478 కిలోల గంజాయిని నిర్వీర్యం చేసిన జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 1

న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 07 కేసులకు సంబంధించిన 948.478 కిలోల గంజాయిని తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలోని ఎం/ఎస్ ఏడబ్ల్యూఎం కన్సల్టింగ్ లిమిటెడ్ ప్రాంగణంలో పూర్తిగా నిర్వీర్యం చేసి బూడిద చేసినట్లు జిల్లా ఎస్పీ, డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు తెలిపారు. నిర్వీర్యం చేసిన గంజాయి విలువ సుమారు రూ.4 కోట్ల 74 లక్షలు ఉంటుందని తెలిపారు. నిర్వీర్య ప్రక్రియలో పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు



పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రుల ఆశలను ఆవిరి చేస్తున్నారని పేర్కొన్నారు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతూ గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నారని తెలియజేశారు.మాదక ద్రవ్యాల క్రయ విక్రయాల గురించి తెలిసినట్లయితే సమాచారాన్ని పోలీస్ వారికి అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ మెంబర్స్ కొత్తగూడెం సబ్ డివిజన్ డిఎస్పి ఆదినారాయణ, భద్రాచలం సబ్ డివిజన్ డిఎస్పి అరుణ్ కుమార్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐజేయు కృషితో జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ

-సర్క్యులర్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు
-టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 1

టియుడబ్ల్యూజే ఐజేయు కృషితో జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ లభించిందని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా సమీపంలో గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యవర్గంతో కలిసి సుమారు 550 మంది సభ్యుల్లో చిన్న పిల్లలు ఉన్నవారికి 50 శాతం ఫీజులో రాయితీ కోసం జిల్లా లోని అన్ని ప్రైవేటు విద్యా సంస్థలను సంప్రదించి జిల్లా కమిటీ ద్వారా జిల్లా కలెక్టర్ కు విన్నవించామన్నారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ జీవో లేకున్నా మానవతా దృక్పథం తో ప్రైవేటు విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ




సర్క్యులర్ జారీ చేశారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు జిల్లా కార్యవర్గం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలతో కూడా ఈ విషయాన్ని చర్చించి అర్హులైన ప్రతి జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ అందేవిధంగా చూస్తామన్నారు. ఎవరికైనా ఈ విషయంలో ఇబ్బందులు ఎదురైతే జిల్లా కార్యవర్గం దృష్టికి తీసుకురావాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షనతో పాటు సమస్యల పరిష్కారానికి తమ కార్యవర్గం కృషి చేస్తుందని వివరించారు. అయితే కొందరు సభ్యులు ప్రస్తుత టియుడబ్ల్యూజే ఐజేయు కార్యవర్గం చేపట్టే జర్నలిస్టుల సంక్షేమాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా జర్నలిస్టుల కుటుంబాలకు జిల్లా వైద్య శాఖ అధికారులతో చర్చించి అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా వారితో మాట్లాడామని, త్వరలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు వారు సానుకూలంగా స్పందించారన్నారు. యూనియన్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేస్తాం, ఇప్పటికే గుర్తింపు కార్డుల ప్రక్రియ 85 శాతం పూర్తయ్యిందని, మిగతా వారు కూడా వారి వివరాలు జిల్లా బాద్యులకు అందజేసి సహకరించాలని కోరారు. జిల్లాలో జర్నలిస్టులు హక్కుల పరిరక్షనే ధ్యేయంగా పని చేస్తున్నాం అని జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శి గుర్రం చంద్ర శేఖర్, కార్యవర్గ సభ్యులు సంబు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన శ్రీ చైతన్య పాఠశాల




కొత్తగూడెం, జూలై 01 (తెలంగాణ పత్రిక):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నంద తండా ప్రాంతంలోని శ్రీ చైతన్య పాఠశాలలో హరితహారం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని-విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీరన్న మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి మనిషి కనీసం ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద వృక్షాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. హరితహారం కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం నాటిన మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## సార్వత్రిక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్

-అర్హులైన ప్రతి గర్భిణీ,చిన్నారికి టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 01, తెలంగాణ పత్రిక

తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చంద్రంపేట ఉప ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా టీకాల సెషన్ నిర్వహణ, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ విధానం, లబ్ధిదారుల నమోదు ప్రక్రియ, టీకాల రికార్డుల నిర్వహణ, గర్భిణీలు, చిన్నారులకు అందుతున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. అనంతరం సంబంధిత వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లాలో అర్హత కలిగిన ప్రతి గర్భిణీ స్త్రీ, ప్రతి చిన్నారికి జాతీయ టీకాల షెడ్యూల్ ప్రకారం అన్ని టీకాలు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ ఆదేశించారు. ఒక్క అర్హత కలిగిన లబ్ధిదారుడు కూడా టీకాలకు దూరం కాకుండా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.టీకాల కార్యక్రమంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, వ్యాక్సిన్ వృథాను తగ్గిస్తూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. టీకాల ద్వారా చిన్నారులను ప్రాణాంతక అంటువ్యాధుల నుంచి రక్షించవచ్చని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు నిర్ణీత సమయానికి అన్ని టీకాలు వేయించాలని డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల భూ పోరాటాన్ని విజయవంతం చేయండి

-తెలంగాణ రక్షణ సేన నాయకులు కూర సురేష్ పటేల్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 1



తెలంగాణ ఉద్యమకారుల భూహక్కులు, పెండింగ్ సమస్యల సాధన కోసం నేడు హైదరాబాద్ లోని ఉప్పల్ లో నిర్వహించనున్న 'భూ పోరాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గంభీరావుపేట తెలంగాణ రక్షణ సేన నాయకులు కూర సురేష్ పటేల్ పిలుపునిచ్చారు ఉద్యమకారుల సంక్షేమం, భూ హక్కుల పరిరక్షణ మరియు వారి సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ భారీ భూ పోరాట కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు రాష్ట్రంలోని ప్రతి జిల్లాల మండలాల తో పాటు గ్రామాలలో ఉన్న ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ:: డి.పి.ఆర్.ఓ. వంగరి శ్రీధర్

-అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో దుష్ప్రచారం,ఫేక్ వార్తలు ప్రచారం చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు

-జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం



జగిత్యాల జిల్లా జూలై-01(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లాలో అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ నిబంధనలు మేరకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయబడునని జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ కన్వీనర్ / జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్ తెలిపారు. బుధవారం జిల్లా పౌర సంబంధాల కార్యాలయంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించగా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్ట్ లు రి అప్లై చేసేవారు మరియు నూతనంగా అప్లై చేసేవారు జూలై 5 తేది లోపు ఆన్లైన్ లో అప్లికేషన్ చేసుకోగలరని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందనీ ఈ తేదీ లోగా చేసుకున్న దరఖాస్తులను తోరలో జరగబోవు 3వ కమిటీ సమావేశం నిర్వహించి నూతన 2026-28 సంవత్సరం నకు కార్డులు జారీ చేయబడునని కమిటీ తీర్మానించింది. 2022-24 సంవత్సరం నకు జారీ చేసిన అక్రిడేషన్ కార్డులు 22, జూలై, 2026 తేదీ వరకు పొడిగిస్తూ శ్రీయుత కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మరియు ఈ నూతన అక్రిడిటేషన్ అప్లికేషన్ లు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో కొంతమంది తప్పుడు సమాచారం ,ఫేక్ వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం గమనించడం జరిగినదనీ. ఇకముందు ఈ విధంగా ఎవరైనా ఇలాంటి చర్యలకు (దుష్ప్రచారం/ ఫేక్ వార్తలు) పాల్పడితే వారిపై కఠిన చర్యలు చట్టపరంగా తీసుకొనవడునని పేర్కొన్నారు.

## మనువాడ గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

-సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సానుకూల హామీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 01, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మనువాడ గ్రామ అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన అంశంపై గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం కలిసి చర్చించారు.గ్రామ ప్రజల అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంజూరు (సాంక్షన్) కల్పిస్తానని హామీ ఇచ్చారు. దీంతో గ్రామ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా మనువాడ గ్రామ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్, ఉప సర్పంచ్ జనగాం జితేందర్, వార్డు సభ్యులు ఇరవేని రమేష్, మద్దూరి విష్ణు, గంగాధర గణేష్, జనగాం లక్ష్మణ్, కర్నె పవన్ కుమార్‌తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మనువాడ గ్రామ ప్రజల తరఫున సర్పంచ్, పాలకవర్గ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దు

-సీఐటీయూ డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట జులై 1



దమ్మపేట, జులై 1: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా, నేరుగా వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు అందించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. బుధవారం తాపీ కార్మికుల సమస్యలపై దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ స్వప్నకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులు దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించుకున్న సంక్షేమ బోర్డు ప్రయోజనాలను దూరం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.12ను వెంటనే రద్దు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు చెందాల్సిన కోట్లాది రూపాయల సెస్ నిధులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం అన్యాయమని విమర్శించారు. కార్మికులకు ప్రత్యక్ష ప్రయోజనం లేని సీఎస్‌సీ హెల్త్ టెస్టుల పేరుతో వెల్ఫేర్ బోర్డు నిధులను భారీగా ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి నిధులు విడుదల చేయాలని, సహజ మరణ పరిహారాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, 55 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.6,000 పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. అలాగే వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని తక్షణమే నియమించి, సెస్ నిధులను పూర్తిగా కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దయాకర్, నారాయణ, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు అడుగులు వేయాలి







-ఆయిల్‌పామ్ సాగుతో ఎకరాకు రూ.3 లక్షల వరకు ఆదాయం సాధ్యం

-సూపర్ ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

-చిన్న, సన్నకారు రైతులకు అన్ని విధాలా అండగా జిల్లా యంత్రాంగం

-ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,చింత కుంట విజయరమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 1 ( తెలంగాణ పత్రిక )

ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని, ప్రతి రైతు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయాలని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు అన్నారు.బుధవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలితో కలిసి ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, తన 60 సంవత్సరాల జీవితంలో ఈ ప్రాంతం నీటి కోసం పడిన ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశానని, ఎస్ఆర్ఎస్‌పీ డి-83, డి-86 కాలువల రాకతో ఈ ప్రాంత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అత్యధికంగా 1.20 నుంచి 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు పెద్దపల్లి నియోజకవర్గంలోనే ఉందన్నారు. డి-86 కింద 87 వేల ఎకరాలు, డి-83 కింద 35 వేల ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న దిగుబడులు అధికంగా వస్తున్నాయని, ఈ సీజన్‌లో 2.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 27 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే చెల్లింపులు అందుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించిన ఆయన, యూరియా బుకింగ్ యాప్‌ను తొలిసారిగా పెద్దపల్లి జిల్లాలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రవేశపెట్టారని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేయగా, ప్రస్తుతం దేశవ్యాప్తంగా కూడా ఇదే తరహా విధానాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అధికంగా యూరియా వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గి భవిష్యత్తులో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు గుర్తించాలని సూచించారు. రైతులు వరి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, తెలంగాణ రాష్ట్రం ఆయిల్‌పామ్ సాగులో దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం తక్కువ ధరకు మొక్కలు అందజేస్తోందని, నాలుగేళ్ల తర్వాత ఎకరాకు సుమారు రూ.3 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆ నాలుగేళ్లలో అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని రైతులకు పిలుపునిచ్చారు.ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో పండే పంటల సాగుపై దృష్టి పెట్టాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,

శివపల్లి గ్రామంలో ఒకేసారి 120 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. దీనిని చూసి మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు ఆకర్షితులవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతోందని, శ్రీరాంపూర్ మండలంలో కొత్త ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అవుతోందన్నారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ ధర టన్నుకు రూ.23 వేల వరకు పెరగడంతో రైతులకు మరింత ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు, ఒంటరి మహిళా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేపడితే మొక్కల నాటకం, డ్రిప్ ఏర్పాటు వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అవసరమైతే బోర్లు, విద్యుత్ కనెక్షన్లు కూడా కల్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో మరో 50 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తే కొత్త రహదారి మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, శ్రీరాంపూర్ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఎండీ. శ్యామ్, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



-వెయ్యికి పైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు ప్రణాళికలు

-జిల్లాలో ఎరువుల కొరత లేదు.. రైతులు ఆందోళన చెందొద్దు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 01, తెలంగాణ పత్రిక

దీర్ఘకాలికంగా ఆదాయం అందించే ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో 18 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమంలో బుధవారం జిల్లా కలెక్టర్ పాల్గొని స్వయంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పంటల వైవిధ్యీకరణ, ఆయిల్ పామ్ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. జిల్లాకు సమీపంలోని సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి రావడం రైతులకు మరింత ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు రైతుల నుంచి మంచి స్పందన వస్తోందని, వెయ్యికి పైగా ఎకరాల్లో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేపట్టేందుకు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, డ్రిప్ కంపెనీలు, మొక్కల సరఫరా సంస్థల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. బుధవారం జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి 34 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటినట్లు తెలిపారు. ఇందులో రాచర్ల గొల్లపల్లికి చెందిన రైతు రాజేందర్ రెడ్డి 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు పంటలు సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేస్తూ, యూరియా అవసరమైన రైతులు ఫెర్టిలైజర్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని సూచించారు.రైతుల సహాయార్థం రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సబేరా బేగం, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నమోదు చేయాలి

**-ఓటర్లకు బీఎల్ఓలు పూర్తి సహకారం అందించాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 01, తెలంగాణ పత్రిక





ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ఫారాల్లో ఓటర్ల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ కార్యక్రమాన్ని బుధవారం సిరిసిల్ల పట్టణంలోని 33వ వార్డులోని బూత్ నంబర్లు 163, 164, 166 పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించి, బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీఎల్ఓలు ఓటర్లకు ఇప్పటికే పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి సేకరించే సమయంలో వారికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ప్రతి ఓటరు ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజు ఫొటోను సమర్పించేలా చూడాలని, ఫారంలో అడిగిన అన్ని వివరాలను స్పష్టంగా, తప్పులు లేకుండా నమోదు చేయించాలని ఆదేశించారు.నమోదు చేసిన వివరాలను నిర్ణీత ప్రక్రియ ప్రకారం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సక్రమంగా పూర్తయ్యేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కలెక్టర్ పరిశీలన సందర్భంగా ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం కోసం జూలై15 లోగా దరఖాస్తు చేసుకోవాలి

**-జూలై 31లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలి**
**-జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు**

పెద్దపల్లి, ప్రతినిది జూలై 01 ( తెలంగాణ పత్రిక )



ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టీస్ విద్యార్థులు జూలై 15 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి, జూలై 31లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.?తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ అండ్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ (ముస్లింలు, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్ మరియు పార్సీ) విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ లో 60 శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు, పి.జి. లో 60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదువుటకు 2026 జనవరి 1 నుండి జూన్ 30, 2026 వరకు విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొందిన మైనార్టీ విద్యార్థులు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.?దరఖాస్తుదారుని కుటుంబ సంవత్సర ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాలలోని యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని, మిగతా అర్హత వివరాలకు వెబ్సైట్ చూడాలని సూచించారు. అర్హత కలిగిన మైనార్టీ విద్యార్థులు జూలై15, 2026 సాయంత్రం 5:00 గంటల లోపు www.telanganaepass.cgg.gov.in వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకొని, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు జతల జిరాక్స్ ప్రతులను జూలై 31, 2026 సాయంత్రం 5:00 గంటల లోపు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, పెద్దపల్లి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.?ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉపకార వేతనము/ఆర్థిక సహాయం రెండు విడతలలో 60 వేల రూపాయల వరకు విమాన చార్జీలు చెల్లించబడతాయని, ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార వ్యవస్థ కీలకం పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై01, తెలంగాణ పత్రిక



రైతులను దేశవ్యాప్తంగా ఆర్థికంగా బలోపేతం చేయడంలో సహకార వ్యవస్థ కీలక పాత్ర పోషించిందని ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పేర్కొన్నారు.అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 29 నుంచి జూలై 6 వరకు సహకార వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘాలు, బ్యాంకుల ద్వారా రైతులకు అందుతున్న రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, గొర్రెలు, బర్రెల పెంపకం, పట్టు పరిశ్రమ, ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి రైతులకు రుణాలు అందిస్తూ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతున్నాయని వివరించారు. సహకార సంఘాల ప్రాముఖ్యత, అవి సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడమే వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ సహకార సంఘాలు మరింత చురుకైన పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ నెవురి వెంకట నరసింహారెడ్డి, కోఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సెక్రటరీ అజయ్ కుమార్, రైతులు బిపేట మల్లేష్, ఎన్. పద్మారెడ్డి, బి.పేట దేవయ్య, గన్న కరుణాకర్, కంది శివ, శేషు, ఆర్. ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటకు కొత్త కళ నెరవేరిన కొత్తపేట ప్రజల చిరకాల కల




**-కొత్తపేట నుంచి రుద్రంగి మీదుగా వేములవాడకు నూతన బస్ సర్వీస్ ప్రారంభం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 01, తెలంగాణ పత్రిక

వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం కొత్తపేట గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. కొత్తపేట నుంచి రుద్రంగి మీదుగా వేములవాడ వరకు నూతన బస్ సర్వీస్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ప్రారంభించారు.ఈ కొత్త బస్ సర్వీస్ అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది. ముఖ్యంగా విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లేందుకు, మహిళలు, వృద్ధులు, వ్యాపారులు, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రయాణ ఇబ్బందులు తగ్గనున్నాయి.ప్రజల సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే తన లక్ష్యమని ఆది శ్రీనివాస్ మరోసారి నిరూపించారని స్థానికులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ఆయన తీసుకుంటున్న చర్యలు అభివృద్ధి వైపు మరో ముందడుగుగా నిలుస్తున్నాయని తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బస్ సౌకర్యాన్ని కల్పించినందుకు కొత్తపేట గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# సిపిఐటఎంఎల్ఊన్యూడెమోక్రసీ చంద్రన్న పార్టీలో చేరికలు




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 1

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యురాలు వీరమళ్ళ ఉమా అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆరెల్లి కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్ సమీక్షంలో వీరిని చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ టఎంఎల్ఊ న్యూడెమోక్రసీ యతేంద్ర కుమార్ పార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా నాయకులు కామ్రేడ్ సింగనబోయిన రామన్న, పాలేరు డివిజన్ కమిటీ సభ్యుడు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మాదారపు ఉమాశంకర్, అశోక వర్గానికి చెందిన మహబూబాబాద్ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శారు కవిత రాజీనామాలను ప్రకటిస్తూ మా పార్టీలో చేర్చుకోవడం జరిగిందని అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలకు ఆపంథాకు వైకే నాయకత్వంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాజకీయాలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు.ఆచరణలోనూ వాళ్ళు అనుసరిస్తున్న మితవాద దిగజారుడు విధానాలను విబేదిస్తూ కామ్రేడ్ చంద్రన్న నాయకత్వంలోని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కామ్రేడ్ చంద్రన్న నాయకత్వంలోని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అమలు చేస్తున్న విప్లవ పంథాను గోదావరి లోయ ప్రతిఘటన పంథాలో కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు. శారు కవిత అశోక్ పార్టీ నిర్మాణంలో అరాచక పద్ధతులు అవకాశవాద ఆర్థిక అరాచకత్వాన్ని అనుసరిస్తున్నాడని అంతేకాకుండా ఆయన కార్యకర్తల దగ్గర ప్రజల దగ్గర పార్టీ అవసరాల పేరుతో లెక్కలేనన్ని డబ్బులు తీసుకొని వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆమె ఆరోపించారు. స్వయంగా శారు కవిత వద్ద ఉన్న బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి 50,000 తీసుకొని చాలా రోజులైనప్పటికీ తిరిగి చెల్లించలేదు అసలు 50,000 వడ్డీ 20,000 ఇతర ఖర్చులకు ఇచ్చిన మరో 40 వేలు మొత్తం 1,10,000 ఇస్తానని చెబుతూ బంగారు ఆభరణాలను విడిపిస్తానని చెబుతూ పార్టీ కార్యకర్తలను ప్రజలను అశోక్ మోసగిస్తూ వస్తున్నాడని కవిత స్పష్టం చేసింది. అశోక్ చెబుతున్న రాజకీయాలకు ఆచరణకు ఎలాంటి పొంతన లేకుండా ప్రవర్తిస్తున్నాడని ప్రతిఘటన పోరాటం పేరుతో ప్రజలను కార్యకర్తలను మోసం చేస్తూ వస్తున్నాడని, ఆవిధానాలకు వ్యతిరేకంగా రెండు మూడు నెలలుగా ఘర్షణ పడుతూ, చివరకు విసుగు చెంది ఆయన రాజకీయాలతో సంబంధాలు తెంచుకొని జిల్లా కమిటీకి పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలకు రాజీనామా నూ ప్రకటించింది. కామ్రేడ్ చంద్రన్న నాయకత్వాన గల సిపిఐ టఎంఎల్ ఊన్యూడెమోక్రసీ రాజకీయాలు ఆచరణ నచ్చి ఆ పార్టీలో చేరుతున్నట్లు కామ్రేడ్స్ సింగనబోయిన రామన్న మాదారపు ఉమాశంకర్ శారు కవితలు ప్రకటించారు. ఈ విషయాలను ఇతర విప్లవ సంస్థల కార్యకర్తలు నాయకులు ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా కోరారు.



# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తుల ఆహ్వానం

-జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 01 ( తెలంగాణ పత్రిక )



2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తుందని పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు.?ఈ పథకం ద్వారా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ?ఆసక్తి గల అభ్యర్థులు జూలై 01, 2026 నుండి ఆగస్టు 31, 2026 లోపు https://telanganapass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జెడ్ .పి.హెచ్.ఎస్: కెజిబివి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కమిషనర్

-మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం



తెలంగాణ పత్రిక జులై 1

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని జెడ్.పి.హెచ్.ఎస్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాల నాణ్యత, పరిశుభ్రతను మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం ,ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటకాల తయారీ విధానం, వంటశాల మరియు భోజనశాలల పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అలాగే పాఠశాల ఆవరణలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తడి, పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేసి మొక్కలకు వినియోగించాలని సూచించారు. ఇట్టి తనిఖీలో మేనేజర్ జి. రాములు, సీనియర్ అసిస్టెంట్ ఎ. సాయిభారద్వాజ్, వార్డ్ ఆఫీసర్ బి. సాయిరాం, పర్యావరణ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడిగా దండిగా శంకర్ యాదవ్

జగిత్యాల జులై 1 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల రూరల్ మండల్ ధర్మారం గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘ సభ్యుల ప్రాథమిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యాదవ సామాజిక వర్గానికి చెందిన కుల పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో హాజరై మాట్లాడుతూ సంఘం బలోపేతం కొరకు భవిష్యత్తులో చేపట్టబోయే సామాజిక సంక్షేమ కార్యక్రమాలు సంఘ భవన అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దండిగ శంకర్ యాదవ్ ఉపాధ్యక్షుడిగా దండిగ తిరుపతి యాదవ్ సెక్రటరీగా పరమాల కొమురెల్లి యాదవ్ సభ్యులుగా పరమాల లచ్చయ్య యాదవ్ కొండవీని మల్లయ్య యాదవ్ కాసాడి కొమురెల్లి యాదవ్‌లు నియమితులయ్యారు. అనంతరం నూతన కార్యవర్గానికి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన బడే నాగజ్యోతి

మంగపేట, జూలై 01 (తెలంగాణ పత్రిక)



మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో ఇబ్బందులు పడుతున్న బాధితులను బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి -- జగదీష్ పరామర్శించారు. వారిని ఓదార్చి, పార్టీ తరపున ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.రమణక్కపేట గ్రామానికి చెందిన తోకల లక్ష్మయ్య ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా కూలిపోవడంతో, వారిని స్వయంగా నివాసం వద్ద పరామర్శించి ధైర్యం చెప్పారు. కూలిపోయిన ఇంటిని పరిశీలించి, స్థానిక అధికారులతో మాట్లాడి బాధితుడికి ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం వారికి తన వంతు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా, నర్సాపూర్ బోర్ గ్రామానికి చెందిన పచ్చబద్దరం సావిత్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కత్తిగూడెం గ్రామానికి చెందిన మాజీ కమిటీ అధ్యక్షులు రొడ్డ సుదర్శన్ తమ్ముడు రొడ్డ మహేష్ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, పెరికాలకుంట గ్రామానికి చెందిన సక్క హరిబాబు మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండటం తమ బాధ్యత అని, బాధితులు అధైర్యపడకూడదని, పార్టీ ఎల్లప్పుడూ వారికి తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కుడుముల లక్ష్మి నారాయణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోరం సంతోష్‌తో పాటు చల్లగురుగుల తిరుపతి, బుట్టో, పంజాల సత్యం, రావుల రమణ, మూగల రమేష్, మన్నెం వెంకటేశ్వర్లు, పూసల కనకం, ఇల్లందుల సాంబయ్య, కొమరం చంటి, ఓదెలు, సుధీర్ బాబు, రాకేష్, మంచాల నాగేందర్, రఘు, నాగవెంకట్ కృష్ణ, గోపి, చింత సంతోష్, బిల్లటి భాస్కర్, బట్టు నర్సింహా రావు, నాయకులు కొమరం సిద్దు, యూత్ నాయకులు గౌని రమేష్, ముప్పారపు సందీప్, సుంకోజు ప్రశాంత్, మూగల రాము, జాడి కృష్ణ, లంజపెల్లి లక్ష్మి నారాయణ, చెన్నూరి రాజేష్, అరవింద్, సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి, అంకిత్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వి.బి.జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయండి

-మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి.

-పాత అంజనాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మికుల ధర్నాలో పాల్గొన్న మాచ్చ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 1




వీబీజీరామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం నాడు కొత్త అంజనాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వీబీజీరామ్ జి చట్టాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు.కార్పోరేట్ల ప్రయోజనం కోసమే కుట్ర పూరితంగా కొత్త చట్టాన్ని తెచ్చిందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మన గ్రామ పంచాయతీ పరిధిలో రెక్కాడితే గాని డొక్కాడనటువంటి పేదలు అనేకమంది ఉన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో కేంద్రం 90 శాతం నిధులు రాష్ట్రం 10% నిధులు, సంవత్సరానికి 100 రోజుల పనులు, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు, వేసవి అలవెన్స్, నిరుద్యోగ భృతి లాంటివి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేసేది. వీటన్నింటినీ రద్దు చేసి విబి జి ఆర్ ఏ ఎం జి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుండి అమలు చేస్తున్నది. కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం అనే నిబంధన ,నిరుద్యోగ భృతి రాష్ట్ర ప్రభుత్వాలు అనేక లోసుగులతో పేదలకు పని కల్పించకుండా వి బి జి రాంజీ చట్టాన్ని తీసుకువస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టు 125 రోజుల పనులు గనుక కల్పిస్తే సంవత్సరానికి బడ్జెట్ మూడున్నర లక్షల కోట్లు కేటాయించాలి కానీ ఈ సంవత్సర బడ్జెట్ 95 వేల కోట్లు మాత్రమే కేటాయించింది పనుల్లో కోత విధించడం కోసమే బడ్జెట్ తగ్గించింది. ఉపాధి కూలీలకు అన్యాయం చేసే విబిజీ రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్ జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సోలం నాగరతమ్మ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మైనేని వెంకటేశ్వరరావు బక్కమ్మ నాగమణి సావిత్రి ఉప్పెర్ల ప్రశాంత్ చిమట వెంకటేష్ నల్లగొర్ల రమేష్ మారుతి గోపాలరావు ఏర్పుల వీరబాబు జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి







-బీఎల్‌వోలు ప్రతి ఓటరికి ఫారం నింపడంలో అవసరమైన సహకారం అందించాలి

-సేకరించిన ఫారాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

-ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

-ఎలిగేడు మండలం శివపల్లి, సుల్తానాబాద్ 2వ వార్డులో ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ, రెబ్బల్ దేవ్‌పల్లిలో భూముల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష


పెద్దపల్లి,ప్రతినిధి జూలై-1 ( తెలంగాణ పత్రిక )

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను, సుల్తానాబాద్ మున్సిపాలిటీ 2వ వార్డులో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ మండలంలోని రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో జరుగుతున్న భూముల సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫారాల పంపిణీ, సేకరణ, ఆన్‌లైన్ నమోదు పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఓటర్లు ఫారాలను సక్రమంగా నింపేందుకు అవసరమైన సహకారం అందించాలని, వివరాలు పూర్తిగా నమోదు అయ్యేలా మార్గనిర్దేశనం చేయాలని తెలిపారు.ఓటర్లు పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఎప్పటికప్పుడు సేకరించి, వాటి వివరాలను ఆలస్యం చేయకుండా నిరంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పరిరక్షణకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, సర్వేను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ లు యాకన్న, బషీరోద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్,సంబంధిత బీఎల్‌వోలు ,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కర్ర వెంకటేశం నియామకం

-నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 01 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి: భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు కర్ర వెంకటేశంకు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ బలోపేతానికి కర్ర వెంకటేశం చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు.ఈ సందర్భంగా కర్ర వెంకటేశం మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, సిద్ధాంతాల ప్రచారం, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు దాస్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కర్ర వెంకటేశంకు శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో జాతీయ డాక్టర్ల దినోత్సవవేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 1

కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో బుధవారం నాడు జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ హాజరయ్యారు., ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు, స్వాతంత్ర్య సమరయోధులు అయిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి.సి. రాయ్) జయంతి వర్ధంతి సందర్భంగా ఆయన అందించిన వైద్య సేవలను గుర్తించిన ప్రభుత్వం 1991 నుండి ప్రతి ఏడాది జులై1వ తేదీని మన దేశం లో డాక్టర్స్ డే గా జరుపుకుంటున్నామని, “మాస్క్ వెనుక: వైద్యులను ఎవరు బాగుచేస్తారు/ఆదుకుంటారు” (“మీ హిందూ ది మాస్క్ హూ హిల్స్ హీలర్స్ ది”) అనే నినాధం తో ఈ ఏడాది ప్రపంచ జాతీయ డాక్టర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నాం అని, వైద్యుల అంకిత భావాన్ని, వారి త్యాగాలను నిరంతర శ్రమను గుర్తించడానికి గుర్తుగా ఈ నినిదాన్ని ఎంచుకున్నారని తెలిపారు. ‘వైద్యో నారాయణో హరి’ అన్నది భారతీయ సంస్కృతి అని, ప్రాణం పోసేది బ్రహ్మ అయితే.. పునర్జన్మ నిచ్చేది వైద్యులు.. అని అన్నారు. వైద్యుడు దేవుడితో సమానం అని కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు






తర్వాత దేవుడిగా భావించేది వైద్యుడినే అని పునరుద్ఘాటించారు. రోగికి ప్రమాదకరంగా ఉంటే ఏ సమయమైనా ఆస్పత్రికి చేరుకొని చికిత్స అందిస్తున్నందుకు సింగరేణి డాక్టర్లను అభినందించారు. సింగరేణి సంస్థ కార్మికుల వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని,సింగరేణి యాజమాన్యం ఎక్కడా కూడా ఖర్చుకు వెనుకాడక అత్యుత్తమ రీతిలో వైద్యం, పౌష్టికాహారం అందిస్తుందని, కార్మికులు వారి కుటుంబ సభ్యులు త్వరితగతిన కోలుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తుందని తెలియజేశారు. సింగరేణి సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల సింగరేణి వ్యాప్తముగా అన్ని ఆసుపత్రులలో అన్ని రకాల సౌకర్యాలనుమెరుగుపరచుకున్నామని స్పెష లిస్ట్ డాక్టర్లను నియమించుకున్నామని మన దగ్గరనే కార్మికులకు మెరుగైన వైద్యాన్ని మన దగ్గరే అంధించాలని తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్లు అందరూ పతిజ్ఞ చేశారు. అనంతరం ఉత్తమ సేవలందించిన డాక్టర్ ఎం ఉష, కె.నాగరాజు, సిహెచ్.రాజ శేఖర్, ఎస్.శ్రీనివాస రెడ్డి ను సన్మానించి ప్రశంషా పత్రాలను అందజేశారు. అనంతరం సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు అందరూ కలిసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ని సన్మానించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోని రోగులందరికి పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, ఏనిఎంఓ లు ఎం.ఉష, జి.సునీల, గైనకాలజిస్ట్ మాలతి, పి.శేషగిరి రావు, డిజిఎం వై వి ఎల్ వరప్రసాద్, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన గుడిసెల బతుకులు మారలే

-అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి...
-సిపిఐ జాతీయ సమితి సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం.

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 01 ( తెలంగాణ పత్రిక )

ప్రభుత్వాలు మారిన పేదల గుడిసెల బతుకులు మాత్రం మారలేదని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ జాతీయ నాయకులు కలవేన శంకర్ అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ సదానందం అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ సభ్యులు కలవేన శంకర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలకు స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని




అలాగే ఎలాంటి స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని చెబుతూనే మరోవైపు ఇండ్లులేని పేదల గుడిసెలు వేసుకుంటే కాంగ్రెస్ వాటిని తొలగించడం దుర్మార్గమైన చర్య అని దీనిపైన రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయినా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో జూలై 1న కలెక్టరేట్ల ముట్టడి జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జిల్లా కార్యవర్గ సభ్యులు గోశిక మోహన్ గౌతమ్ గోవర్ధన్, కనకరాజ్, సిపిఐ కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య, కోడం స్వామి, లెనిన్, శేఖర్, ఎల్లయ్య, సాయి, తిరుమల,శ్రీ పెద్దపల్లి మండల పట్టణ కార్యదర్శులు రమేష్, నవీన్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం, మనోజ్ కుమార్, రాజయ్య, మోహన్, తోడుపునూరి రమేష్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి సమాజానికి వారు నిజమైన ప్రాణదాతలు

-డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ వైద్యులను ఘనంగా సన్మానించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

తెలంగాణ పత్రిక, సూర్యాపేట జులై 1

ప్రజల ఆరోగ్య పరిరక్షణను తమ జీవిత ధ్యేయంగా చేసుకుని నిరంతరం సేవలందిస్తున్న వైద్యులు సమాజానికి నిజమైన ప్రాణదాతలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పగలు రాత్రి అనే తేడా లేకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అత్యవసర పరిస్థితుల్లోనూ, విపత్కర సమయాల్లోనూ తమ కుటుంబాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు శ్రమిస్తున్న ప్రతి వైద్యుడికి సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది మానవ సేవకు ప్రతీక అని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్యులు ఇదే సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆకాంక్షించారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు సీఐటీయూ నాయకులు

-మేడ్చల్‌లో కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నిరసన.. దిష్టిబొమ్మ దహనం

మేడ్చల్, జూలై 1 తెలంగాణ పత్రిక):

సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం సీఐటీయూ మేడ్చల్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌ల అమలుతో పాటు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే చర్యలు చేపడుతోందని ఆరోపించారు. కొత్త విధానాల ద్వారా గ్రామీణ పేదల ఉపాధికి తీవ్ర నష్టం జరుగుతుందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు భరించే విధానం అమల్లో ఉందని, అయితే కొత్త ప్రతిపాదనల ప్రకారం రాష్ట్రాలపై 60 శాతం భారం మోపడం చట్టం స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఈ నిర్ణయం అమలైతే రాష్ట్రాలపై ఆర్థిక భారం పెరిగి ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, పనిదినాలను 200 రోజులకు పెంచాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మిక చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని కోరారు. 12 గంటల పని విధానం వంటి ప్రతిపాదనలు కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తాయని ఆయన అన్నారు. ఈ డిమాండ్లకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ మండల నాయకులు ఎన్. మల్లేష్, సీహెచ్. ప్రవీణ్, ఎన్. మహేష్, ఎం. రాము, డి. రవి, ఎం. నాగరాజ్, ఎన్. నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకురావాలి

-పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ




జగిత్యాల జులై 01 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

ఉపాధ్యాయులు బోధనతో వృత్తికి వన్నె తీసుకురావాలని పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు.జగిత్యాల్ అర్బన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టిఆర్ నగర్ ఉర్దూ మీడియం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందనే విషయాన్ని ఉపాధ్యాయ లోకం గుర్తెరగాలిన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టి ఎస్ రాష్ట్ర బాధ్యులు ప్రభాకర్,అనుజ ప్రవీణ్,గంగయ్య,షబానా తదితరులు పాల్గొన్నారు.

# విబి జీరంజి పథకాన్ని రద్దు చేసి మాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని కొనసాగించాలి



మాడ్గులపల్లి//నల్గొండ//జులై 1:(తెలంగాణ పత్రిక):-

విబి జిరాంజి పథకాన్ని రద్దు చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని మిర్యాలగూడ లో సిఐటియు, ఏఐకేఎస్, రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, మాట్లాడుతూ 2005వ సంవత్సరంలో వామపక్షాల ప్రోద్బలంతో యూపీఏ1 ప్రభుత్వంలో అమలులోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గత 20 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల కు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా ఉన్నటువంటి ఈ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రబుద్ధితో రద్దు చేయాలని చూస్తున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి 90శాతం నిధులు కేటాయించి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమేనా కేంద్ర పాలిత ప్రాంతాలకు100/- నిధులు. ఈశాన్య ప్రాంత రాష్ట్రాలకు90/- ఈరకంగా బిజెపేతర రాష్ట్రాలకు ఇంకోరకంగా విభజించు పాలించు అనే వక్రబుద్ధితో 60/- 40/- రేషియో ప్రకారంగా నిధులు కేటాయించి చేతులు దులుపుకోవాలని చూస్తున్నది, రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ఈ వ్యవహారంపై కాగల కార్యము గంధర్వులు చేసిరి అన్నట్లుగా ప్రవర్తిస్తుంది. కదు పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశాదీపంగా ఉన్నటువంటి ఈ పథకాన్ని యధావిధిగా కొనసాగించకపోతే రాబోయే పరిణామాలకు ఈ రెండు ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు.

# గ్రామాల స్థాయిలో విద్యా చైతన్యంతోనే వర్గీకరణ ఫలాలు అందుతాయి: దాసరి శ్రీనివాస్ మాదిగ




కొత్తగూడెం, జూలై 01 (తెలంగాణ పత్రిక):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్‌లో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన “గో టు విలేజ్” కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 32 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధ్యమైందని తెలిపారు. సాధించుకున్న వర్గీకరణ ఫలితాలు వృథా కాకుండా ఉండాలంటే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించాలని, చదువుతోనే రిజర్వేషన్ల ద్వారా లభించే అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు. జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామం, ప్రతి డివిజన్‌లో ఘనంగా నిర్వహించాలని, ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కూసుపాటి శ్రీనివాస్ మాదిగ, టౌన్ అధ్యక్షుడు తెన్నేటి పవన్ కుమార్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ దాసరి సారధి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అనుమాల వీరయ్య, చుట్టుగుల నాగరాజు, దాసరి లక్ష్మి, ఇనపనూరి బాబు, ముస్కుటి రాంబాబు, తెన్నేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుకు ఘనంగా జన్మదిన వేడుకలు



**చంద్రుగొండ, జూలై 01 (తెలంగాణ పత్రిక):**
అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ మాజీ చైర్మన్ తాటి వెంకటేశ్వర్ల జన్మదినాన్ని పురస్కరించుకుని చంద్రుగొండ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి తాటి వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించిన తాటి వెంకటేశ్వర్లు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు, సర్పంచ్ ఇరుప్ప స్రవంతి, నరుకుల్ల సత్యనారాయణ, సత్తి నాగేశ్వరావు, సురా వెంకటేశ్వర్లు, సంక కృపాకర్, హనుమంతరావు, బానోత్ బాలు, కళ్లెం కొండ, అంచ సత్యనారాయణ, నరుకుల్ల వాసు, నరుకుల్ల అప్పాజీ, పూణెం సాంబయ్య, చేదల్లా పవన్, వంకాయలపాటి బాబురావు, కుంచపు కన్నయ్య, తలారి నాగరాజు, పుచ్చకాయల నడిపి కృష్ణయ్యతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తాటి వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పరారీలో ఉన్న పేకాట కేసు నిందితుడి అరెస్ట్



**ఆత్మకూర్ జులై 01, (తెలంగాణ పత్రిక):**
ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో ఇటీవల నిర్వహించిన పేకాట దాడి కేసులో పరారీలో ఉన్న నిందితుడు అన్నం నాగరాజు ను బుధవారం గూడెప్పడ్ సెంటర్ వద్ద అరెస్ట్ చేసినట్లు ఆత్మకూర్ సీఐ సంతోష్ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి రూ.300 నగదు, ఒక పసుపు రంగు ఒప్పో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. దర్యాప్తులో అతనిపై గతంలో రెండు గుడుంబా కేసులు, రెండు పేకాట కేసులు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదై ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు పూర్తి చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం న్యాయస్థానం ముందు హాజరుపరిచినట్లు సీఐ సంతోష్ తెలిపారు.

# కామారెడ్డి పట్టణంలోఅక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

-కమిషనర్కు వినతి పత్రం అందజేసిన బిజెపి కౌన్సిలర్లు



**కామారెడ్డి, జులై 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డిపట్టణంలో అక్రమంగా నిర్మిస్తున్న, నిర్మించిన కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం కామారెడ్డి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ని కలిసి వినతి పత్రం అందజేసినబీజేపీ కౌన్సిలర్ లు ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో గతంలో, ప్రస్తుతం యదేచ్చగా నిబంధనలకు విరుద్ధంగా డివియేషన్ లేకుండా, సెల్లార్ అనుమతి లేకుండా పార్కింగ్ సదుపాయం లేకుండా, నాలా పై భవనాలు నిర్మిస్తున్నారని వీటి విషయంలో కొంత మంది చేతి వాటం చూపి కట్టడాల నిర్మాణానికి సహకరిస్తున్నారని ఈ విషయంలో సరియైన విచారణ చేపట్టి అక్రమ కట్టడాల విషయంలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గారికీ వివరించినట్టు తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరిగినా, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోక పోయినా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని అన్నారు. అలాగే చేతివాటం చూపే అధికారులు, రాజకీయ నాయకుల మాటలు నమ్మి నిర్మాణాలు చేపడితే తర్వాత జరిగే పరిణామాలకు యజమానులు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య శ్రీ రేణుకా ఎల్లమ్మకు ఘనంగా బోనాల వేడుకలు







-వెల్దుర్తిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ
-ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆవుల రాజారెడ్డి ప్రత్యేక పూజలు

**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 01 (తెలంగాణ పత్రిక):**
వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో జరుగుతున్న వార్షిక ఉత్సవాల సందర్భంగా మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శివపార్వతుల వేషధారణలు, పోతురాజుల విన్యాసాలు, డీజే డప్పుల చప్పుళ్ళు, భక్తుల జైజైధ్వానాల మధ్య మహిళలు సంప్రదాయ బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగాయి. అంతకుముందు గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఆవుల రాజారెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలతో వెల్దుర్తి మండల ప్రజలు సుఖశాంతులు, ఐశ్వర్యాలతో జీవించాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. అలాగే ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలి

-ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-సిరిసిల్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 01, తెలంగాణ పత్రిక**
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 33 వార్డులో నాగుల లక్ష్మీ, నాగుల మనోహర్ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి.. హౌసింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కూలీలను, ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ను అందుబాటులో పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. హౌసింగ్ అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారు



**రాయికల్ మండల జులై 1(తెలంగాణ పత్రిక):**
తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శశికాంత్ రెడ్డి,డాక్టర్ రజిత,డాక్టర్ సృజన,డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ అనిల్,డాక్టర్ అఖిల,డాక్టర్ ఉదయ్ కుమార్,శ్వేత లను సాల్వాల,మెమోటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్ల నిస్వార్థ,అమూల్యమైన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అనంతరం నూతన లయన్స్ క్లబ్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జెండా ఆవిష్కరించి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. పట్టణంలోని ఇటిక్యాల్ క్రాసింగ్ వద్ద ఉదయం దయాబెటిక్క్యాంపు, నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే,చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా రాయికల్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగస్తులను, చార్టెడ్ అకౌంటెంట్లను సాల్వాల, మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి, చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు,క్లబ్ సభ్యులు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కాటిపెల్లి రామ్ రెడ్డి,కొమ్ముల ఆదిరెడ్డి,నిమ్మల వెంకట్ రెడ్డి,బొడ్గం అంజిరెడ్డి,ఆడెపు రాం ప్రసాద్,మండలోజు శ్రీనివాస్,బొమ్మకంటి నవీన్,కుర్మ సుదర్శన్,సామల్ల సత్యనారాయణ,పులి రమేష్,వాసం రాజేందర్,సిబ్బంది పాల్గొన్నారు.



# కస్తూర్బా పాఠశాలలలో మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 1**
బుధవారం జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపడుతున్న మరమ్మత్తు పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇప్పటికే 7 కస్తూర్బా పాఠశాలల్లో మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని, మిగిలిన 7 పాఠశాలల్లో జరుగుతున్న పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము, జిల్లా ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# తాటిపూడి పంచాయతీ అభివృద్దే తమ లక్ష్యం

-సర్పంచ్ జవాజి అశ్విని నాగరాజు

ఖమ్మం ప్రతినిధి: జులై 1 తెలంగాణ పత్రిక



వైరా మండల పరిధిలోని తాటిపూడి గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేయటంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న సర్పంచ్ జవాజి అశ్విని నాగరాజు బుధవారం తెలంగాణ పత్రికతో మాట్లాడారు. గత ఏడాది డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో భారీ విజయాన్ని అందుకున్న ఆమె యుక్త వయసులోనే తన మామ రాజకీయ వారసత్వాన్ని అందుకొని గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడటం వారి సమస్యలను తెలుసుకొని అప్పటికప్పుడు పరిష్కరించడంలో పేరు గడించారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యవతి అయిన ఆమె యువ సర్పంచ్ గా ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. చిన్న వయసులోనే గ్రామ ప్రథమ పౌరురాలిగా తనకు అవకాశం రావడం దేవుడి దయ, పరమపదించిన మామయ్య ఆశీర్వాద బలం కారణం అంటారు ఆయన పేరుని నిలబెడుతూ, నిజాయితీగా విధులను నిర్వహిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ముందున్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సాకారంతో భారీగా నిధులు సమకూర్చుకొని గ్రామ అభివృద్ధికి వినియోగించాలని ప్రతిపాదనలు పంపారు. గత పాలనలో ఆదరణకి నోచుకోని వీధులను గుర్తించి, సీసీ రోడ్లతో అభివృద్ధి చేశారు. డ్రైనేజీల పూడికలు తీసి శుద్ధి చేయించారు. ప్రతిరోజు ఇండ్లలో చెత్త సేకరించటం, వీధులు శుభ్రంగా ఉంచటం, శానిటైజర్, గ్రీనరీ పరిరక్షించడంతో పాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ఆమె సర్పంచ్ అయిన తర్వాత గ్రామంలో మౌలిక వసతులను కల్పించడంతోపాటు మోడరన్ విలేజ్ గా తయారు చేస్తున్నారు. అదనపు వాటర్ ట్యాంక్, గ్రంథాలయం, పంచాయతీ నూతన భవనం, ఆంజనేయ స్వామి టెంపుల్ కి రోడ్డు, ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ భవన్, బీసీ కమ్యూనిటీ భవనాలకు నిధులు కొరుతు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నాలుగున్నర కోట్లతో తాటిపూడి నుండి ముసలమడుగు వరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు చెప్పారు. పంచాయతీకి రీసైకిలింగ్ మంజూరు అయిందన్నారు. ఎమ్మెల్యే ద్వారా భారీగా నిధులు రాబట్టి గ్రామాన్ని ఆధునికరణ చేయటానికి కృషి చేస్తున్నారు. అశ్విని ఎన్నికైన ఆరు నెలల కాలంలో గ్రామంలో మౌలిక మార్పులు తీసుకొచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను సంపూర్ణంగా వినియోగించుకుంటున్నారు. వందకి పైగా కొత్త పెన్షన్లను గుర్తించి అధికారులకు పంపారు. వారంలో మూడు, నాలుగు సార్లు అంగన్వాడి స్కూల్ ని, ప్రభుత్వ పాఠశాల ని విజిట్ చేసి అక్కడ పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తారు. అశ్విని భర్త నాగరాజు వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ కి అత్యంత సన్నిహితుడు కావటంతో. గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేకి తెలియజేస్తూ నిధులు రాబట్టడంలో నేర్పరి. ఆయన చెప్పిన వెంటనే రాందాస్ నాయక్ ఆలస్యం చేయకుండా పనులు చక్కపెడుతున్నారు. రాబోవు నాలుగున్నర ఏళ్ల కాలంలో గ్రామ స్వరూపాన్ని మార్చేసి జిల్లాలోనే ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతామని అశ్విని నాగరాజు తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయలు ఉంటాయి, తర్వాత పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నని, ఏ పార్టీ వారైన కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివక్ష లేకుండా అందరికీ అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు పార్టీలకు అతీతంగా ఇచ్చామని అన్నారు. రెండో విడతలో వచ్చే ఇందిరమ్మ ఇండ్లు, మిగిలిన అందరికీ వచ్చే విధంగా ఎమ్మెల్యేని ఒప్పించి మరిన్ని ఇండ్లు తీసుకొస్తామని చెప్పారు. జింకలగూడెం ప్రజల పైన ప్రత్యేక శ్రద్ధ పెడతానన్నారు. ఆమె వెంట ఉప సర్పంచ్ షేక్ ఇస్మాయిల్ ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన పిల్లల నమోదు

-జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము

రాయికల్ మండల జులై 1 (తెలంగాణ పత్రిక):





గ్రామ స్థాయిలోని ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించడం సంతోష దాయకమని ఫలితంగా జగిత్యాల జిల్లా లో ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము అన్నారు. రాయికల్ మండలం వీరాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.నూతనంగా ఒకటి తరగతి లో నమోదైన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,వీరాపూర్ గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఏఎపిసి సభ్యులు ఉపాధ్యాయులు దాదాపు ఎనభై మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయడానికి చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.గ్రామస్థులు తమ గ్రామంలోని బడిని కాపాడుకోవాలని అన్నారు.బడిలో పిల్లల సంఖ్య పెరిగితే ప్రభుత్వం నుండి అవసరమైన వసతులు సమకూరుతాయని తెలిపారు విద్య వ్యాపార సరుకు కాదని దేశ భవిష్యత్తు నిర్మించే పునాదని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందుతారని తెలిపారు.నమోదైన పిల్లలను పాఠశాలకు సక్రమంగా పంపించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు.మండల విద్యాధికారి యస్. రాఘవులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విధంగా బోధన ఉంటుందని అన్నారు. పాఠశాలకు వాటర్ ఫిల్టర్,టి.వి.వంటి సదుపాయాలను స్వచ్ఛందంగా కల్పించిన పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు కన్నవేని మల్లారెడ్డి ని అభినందించారు. గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు రామ స్వామి మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్యవర్గ తీర్మానం మేరకు ముగ్గురు ప్రైవేటు ఉపాధ్యాయులను నియమించామని సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, తాట్లవాయి సముదాయం ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, ఆలూరు ప్రధానోపాధ్యాయులు బి.లక్ష్మయ్య, ఉప సర్పంచ్ నర్సారెడ్డి వార్డు సభ్యులు నీలి మమత గ్రామ పంచాయతీ సెక్రెటరీ , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిజెసి గ్రౌండ్ వాటర్స్ అసోసియేషన్ జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్





మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 1:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జిజేసీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ మరియు జనయేత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కామిశెట్టి సత్యనారాయణ ఆర్థిక సహాయం అందించి కార్యక్రమ విజయానికి తోడ్పడ్డారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. జాడి రాజు, డా. నాగేశ్వరరావు, డా. బాలాజీ, డా. విశాల్, డా. నాగు నాయక్, డా. మోయిద్, డా. ఝాన్సీ లక్ష్మీబాయి, డా. అక్షిత, డా. శ్వేతారెడ్డి, డా. మణికంఠ, డా. రాంబాబు, పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. అదేవిధంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఏఎం కు చెందిన ప్రముఖ వైద్యులు డా. మువ్వ రామారావు, డా. అంజయ్య, డా. అశ్విన్ కుమార్, డా. కృష్ణ ప్రసాద్, డా. జానకి రాములు కూడా శిబిరంలో పాల్గొని వైద్య సలహాలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 17వ వార్డు కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఇటువంటి సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు సమాజ సేవలో భాగంగా వైద్య నిపుణుల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది అన్నారు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు సమయంలో వైద్యుల సలహాలు తీసుకోవాలని ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు శిబిరంలో వందలాదిమంది ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యులు చూసాను పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మునీర్ షరీఫ్ జిజేసీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్ నాయక్లి ఉపాధ్యక్షులు జానకిరామ్ రెడ్డి, వెంకటరత్నం, కోశాధికారి చిన వెంకన్న, సంయుక్త కార్యదర్శులు పులి శ్రీనివాస్ గౌడ్, నామ రత్నకుమార్, డైరెక్టర్లు కాసుల సత్యం, మహేష్ రెడ్డి, సక్రం నాయక్, వంకాయల శ్రీనివాస్, పొదిల శ్రీనివాస్, రాధి రాజేశ్వరి, అశోక్ చారి, నాగరాజు, సైదులు, వీరేందర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్




జగిత్యాల రూరల్ జూలై 1( తెలంగాణ పత్రిక)

క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు.కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని ఆనంతారం గ్రామంలో బుధవారం డిజిటల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ తో క్షయ నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన ఎక్రే మిషన్ సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎక్స్ రే తీసి వెంటనే క్షయ నిర్ధారణ చేపడుతున్నామన్నారు.దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తేమడ పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని రవీనా మహేశ్, వైద్యాధికారి సౌజన్య, పంచాయతీ కార్యదర్శి వెంకట్, హెచ్ఈఓ జగదీశ్వర్,ఎస్తేరు, శ్రీనివాస్,రేడియోగ్రాఫెర్స్ వికాస్,ఎల్టీ బెనర్జీ, హెల్త్ అసిస్టెంట్లు రాజేందర్, రవీందర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## రైతులకు దశలవారీగా రైతు భరోసా అందిస్తాం

-దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు




కామారెడ్డి , జులై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు దశలవారీగా రైతు భరోసా అందిస్తామని దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. దోమకొండలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీతారాం మధు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ. ప్రతి ఒక్క రైతుకు పెట్టుబడి సాయం కింద నగదు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క రైతుకు భరోసా కింద ఎకరానికి 6000 చొప్పున ఖాతల్లో జమ చేశారని ఈ సందర్భంగా వివరించారు. రైతులకు భరోసా అందించిన పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ . రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అల్లికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్లపై పారుతున్న డ్రైనేజీ పట్టించుకోని అధికారులు

రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 01 తెలంగాణ పత్రిక.



పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా మారింది శంషాబాద్ పట్టణ పరిస్థితి. రహదారులపై డ్రైనేజీ పొంగిపొర్లీ పారినా అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో అధికారుల తీరు పట్ల స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. పట్టణంలోని ఆర్ బి నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వద్ద గత వారం రోజుల నుండి డ్రైనేజీ లీకేజ్ అవుతూ రోడ్లపై ఏరులై పారి దుర్వాసనలు వెదజల్లుతుంది . అధికారుల దృష్టి కేవలం పన్నుల వసూల్ కి సరిపోయిందని స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు . డ్రైనేజీ రోడ్లపై పారుతుండడంతో స్కూల్ కి వెళ్లే విద్యార్థులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## సుల్తాన్ నగర్‌లో సర్ సమీక్ష సమావేశం.. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ దిశానిర్దేశం

కామారెడ్డి, జూలై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలం సుల్తాన్ నగర్ గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై బి ఎల్ ఎలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావుకామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , మాట్లాడుతూ, సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంపై పలు సూచనలు చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## “వాసవి క్లబ్ బిబిపేట ఆధ్వర్యంలో డాక్టర్స్ డే”




కామారెడ్డి, జూలై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ వైద్యులవైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లావాసవి క్లబ్ బిబిపేట భవనంలో బచ్చు బైరవి లత చంద్రశేఖర్ల కూతురు హరిప్రియ , బచ్చు స్వప్న రాజు ల కూతురు అనూష గారెలు ఎంబిబిఎస్ లో ఉత్తీర్ణులై పోస్టు గ్రాడ్యుయేషన్ కొరకు సిద్ధమవుతున్నారు వీరిని వాసవి క్లబ్ తరపున సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షుడు మురికి శ్రీనివాస్, కార్యదర్శి రెడ్డి శెట్టి శ్రీనివాస్, కోశాధికారిగల శ్రీనివాస్, వాసవి క్లబ్ వైస్ గవర్నర్ బాసెట్టి నాగేశ్వర్, బచ్చు రామచంద్ర, రెడ్ శెట్టి వెంకటేశం, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తోడుబునూరు శ్రీనివాస్, బచ్చు వెంకటరమణ, సన్మాన గ్రహీతల తండ్రులు బచ్చు రాజు , బచ్చు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ పోస్టుకు వాక్-ఇన్ ఇంటర్వ్యూ

-మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. హిమబిందు సింగ్



పెద్దపల్లి, ప్రతినిది ,జూలై 01 ( తెలంగాణ పత్రిక )

రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అడిక్షన్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ ప్రోగ్రాంలో ఖాళీగా ఉన్న ఒక (01)మెడికల్ ఆఫీసర్ పోస్టును కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు వాక్–ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. హిమబిందు సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంబీబీఎస్ ఉత్తీర్ణులై ఉండాలని, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లేదా నేషనల్ మెడికల్ కమిషన్‌లో చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని, జూలై, 7వ తేది ఉదయం 11:00 గంటలకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం, ?నందు అభ్యర్థులు తమ విద్యార్హతలు, రిజిస్ట్రేషన్ ధృవీకరణ పత్రం, ఇతర సంబంధిత అన్ని ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని, పూర్తి వివరాల కోసం రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సంప్రదించాలని మెడికల్ సూపరింటెండెంట్ పేర్కొన్నారు.

## వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 01, తెలంగాణ పత్రిక

వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మున్నూరు కాపు కులం లోని డాక్టర్స్ ని మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి వారికి మెమెంటోను అందజేసి వారికి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రసాదం ను అందజేశారు. అనంతరం డాక్టర్ వృత్తి యొక్క గొప్పతనం డాక్టర్స్ సమాజానికి చేస్తున్న సేవల గురించి కొనియాడారు మున్నూరు కాపు కులంలో ఇంత మంది పవిత్రమైన డాక్టర్ వృత్తిలో ఉండడం ఎంతో గొప్ప నైన విషయమని మున్నూరు కాపు కార్యవర్గం తెలియజేసినది. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ మున్నూరు కాపు కులం లోని డాక్టర్స్, వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు, కుల బాంధవులు పాల్గొన్నారు

# రైతు పెట్టుబడి సాయం విడుదలపై

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 01, తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పంట పెట్టుబడి సాయం విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు సంయుక్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.కొడిమ్యాల మండలంలోని పూడూర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రైతుల కోసం సకాలంలో పెట్టుబడి సాయం అందించడం ద్వారా ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.



రైతులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు అవసరమైన సమయంలో పెట్టుబడి సాయం అందించడం వల్ల వ్యవసాయ పనులకు మరింత ఊతం లభిస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగభూషణ్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కడారి మల్లేశం, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, గాజుల అజయ్,తిప్పాయిపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులు, వార్డు సభ్యులు నరెడ్ల గౌతమ్ రెడ్డి, అనుమాండ్ల అజయ్ రెడ్డి, బండ రవీందర్ రెడ్డి, కవ్వం మధు, పూడూర్ ఉపసర్పంచ్ సంతోష్, బొక్కెన కిషన్, గంగుల శ్రీనివాస్ రెడ్డి, నరెడ్ల శ్రీకాంత్ రెడ్డి, నిషాని నవీన్, మొగిలి నర్సయ్యతో పాటు రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్‌పీ భద్రత కుదింపు రాజకీయ కక్షలో భాగమే

-ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవని హెచ్చరిక
-ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల పెద్దపల్లి జిల్లా జేఏసీ అధ్యక్షులు మొలుమూరి శేఖర్

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 1 ( తెలంగాణ పత్రిక )

మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కల్పిస్తున్న భద్రతను తగ్గించడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల పెద్దపల్లి జిల్లా జేఏసీ అధ్యక్షుడు మొలుమూరి శేఖర్ ఆరోపించారు. బుధవారం పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ క్రాటాంక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజల ముందుంచుతున్నందుకే ఆయనను లక్ష్యంగా




చేసుకుని భద్రతను కుదించారని శేఖర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కలిసి ప్రణాళికాబద్ధంగా ప్రవీణ్ కుమార్‌ను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ అక్రమాలు, మైనింగ్ వ్యవహారాలు, ప్రజా సమస్యలపై ప్రవీణ్ కుమార్ నిరంతరం ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై కక్షగట్టారని పేర్కొన్నారు. 26 సంవత్సరాలు పోలీసు అధికారిగా దేశానికి సేవలందించిన ఆయన, గురుకుల విద్యాసంస్థల కార్యదర్శిగా వేలాది మంది పేద విద్యార్థులను డాక్టర్లు, ఇంజినీర్లు, పైలట్లు, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దిన దూరదృష్టి కలిగిన అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా–ఈ వ్యవహారం, ఫోక్స్‌కాన్ కేసు వంటి అంశాల్లో ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించే చర్యలకు పాల్పడిందని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా ఆయనకు కల్పించాల్సిన భద్రతను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడిపై ప్రభుత్వం వివక్ష చూపుతున్న భావన ప్రజల్లో కలుగుతోందని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి నర్సయ్య, అరికిళ్ల ప్రసాద్, రవీందర్, నిరంజన్, మొలుమూరి వంశీ, నిఖిల్, అసంపల్లి రాకేష్, తిరుపతి, సదయ్య, సతీష్, శ్రీకాంత్, రాజేష్, పోచం, మురళి తదితరులు పాల్గొన్నారు

# సర్ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొనాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

జూలై 1 ( తెలంగాణ పత్రిక )

ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ జరగాలని బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలాన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొనాలని బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్ కార్యక్రమంలో రానున్న15 రోజులు కీలకమని, ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి




స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 95.78 శాతం పూర్తయినట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) క్రియాశీలకంగా ఉండి, వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఓటరు ఓటు హక్కు పొందేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నూతి సత్యనారాయణ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కె. వెంకట్ రావు, మంకెన రమేష్, కోడిరెక్క ఉమాశంకర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలో శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం

-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి , జులై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో సీనియర్ సిటిజన్స్ ఫోరం సమీపంలో అమృత్ పథకం కింద నిర్మించనున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కామారెడ్డి పట్టణ ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద రూ.93 కోట్లతో సమగ్ర తాగునీటి ప్రాజెక్టును చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు కింద పట్టణంలో మొత్తం 9 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించగా, ఇప్పటికే 8 ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. విద్యానగర్ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల సమీకరణలో కొంతకాలంగా ఇబ్బందులు ఎదురయ్యాయని, చివరకు రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ కేటాయించిన స్థలంలో ట్యాంక్ నిర్మాణానికి అవకాశం లభించడంతో నేడు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ స్థలాన్ని ప్రజా ప్రయోజనం కోసం అందించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ తొమ్మిదో వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయితే



కామారెడ్డి పట్టణంలో తాగునీటి సరఫరా మరింత సమర్థవంతంగా జరిగి, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని షబ్బీర్ పేర్కొన్నారు., అలాగే పట్టణంలో దాదాపు 100 కిలోమీటర్ల మేర చేపట్టిన కొత్త తాగునీటి పైప్‌లైన్ పనులు కూడా పూర్తికావచ్చాయని, త్వరలోనే ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీటిని అందించే లక్ష్యాన్ని ప్రభుత్వం సాధిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో కామారెడ్డి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని విధాలా కృషి కొనసాగుతుందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు భూమని బాలరాజ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, రెడ్డి నాయక్, రాజా గౌడ్, నౌసిలాల్ నాయక్, నరేందర్ రెడ్డి, అంకం కృష్ణారావు, పండ్ల రాజు, కారంగుల అశోక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి, సుతారి రమేష్, తిరుమల గౌడ్, ఐరేని నర్సయ్య, సత్యం, అన్వర్ అహ్మద్, అంజద్, లడ్డు, వాజిద్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిక్, జావిద్, మాజీద్, మసూద్, యూనిస్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం

-విద్య, క్రీడలు, వైద్యం, సాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, జులై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ. కామారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలపడం తన లక్ష్యమని తెలిపారు. కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని అన్నారు. తాను విద్యాభ్యాసం చేసిన కామారెడ్డి బాయ్స్ హైస్కూల్ అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కామారెడ్డి బాయ్స్ హైస్కూల్‌లో ఏసీ తరగతి గదులు, డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఆధునిక సైన్స్ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, స్మార్ట్ లైబ్రరీ, పరిశుభ్రమైన తాగునీటి సౌకర్యం, ప్రత్యేక క్రీడా మైదానాలు, విద్యార్థులకు అన్ని మౌలిక వసతులతో రాష్ట్రంలోనే రోల్ మోడల్ ప్రభుత్వ పాఠశాలగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ పనులకు సీఎంఆర్ నిధులతో పాటు అవసరమైతే తన సొంత నిధులను కూడా వినియోగించి త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు జర్మన్ టెక్నాలజీ డేలైట్ ఇంద్ర గాంధీ స్టేడియం ఏర్పాటుకు ఎంఎస్ఎన్ ఫార్మా సంస్థ సీఎస్ఆర్ నిధుల 78 లక్షల తో బాధ్యతలు చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలతో 8 లేన్ అథ్లెటిక్స్ ట్రాక్, నాలుగు టెన్నిస్ కోర్టులు, వాలీబాల్ కోర్టు, యోగా భవన్, ఆధునిక జిమ్, మహిళలు--పురుషులకు వేర్వేరు డ్రెస్ చేంజింగ్ రూములు, రైఫిల్ షూటింగ్ సదుపాయం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో స్విమ్మింగ్ పూల్ కూడా నిర్మిస్తామని వెల్లడించారు. కామారెడ్డి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవ్వాలన్నదే తమ సంకల్పమన్నారు. దోమకొండ మండల కేంద్రంలో రూ.10 కోట్ల వ్యయంతో ఫైర్ స్టేషన్, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ఎమ్మార్వో కార్యాలయ నిర్మాణాలకు పరిపాలనా అనుమతులు లభించాయని తెలిపారు. ఈ పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కామారెడ్డిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు అందిస్తూ ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. కామారెడ్డి పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆధునిక రహదారులు, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాల విస్తరణ, పార్కుల అభివృద్ధి, జంక్షన్ల సుందరీకరణ, సీసీ రోడ్లు, పట్టణ పరిశుభ్రత, భూగర్భ మురుగు కాలువల నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు, రైతులకు విద్యుత్, సాగునీటి సౌకర్యాల మెరుగుదల, పల్లె ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ, అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, మహిళా సంఘాలకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. కామారెడ్డి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పించి యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు సాగునీరు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల ఆదాయం పెంచేందుకు మార్కెటింగ్ సదుపాయాలు, గోదాములు, కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. కామారెడ్డి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాళేశ్వరం (ప్రాణహిత--చేవెళ్ల) ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి ప్రత్యేకంగా చర్చిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పనలో చేసిన మార్పుల వల్లే కామారెడ్డి జిల్లాకు సాగునీరు అందడంలో ఆటంకాలు ఏర్పడ్డాయని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో రూపొందించిన అసలు ప్రణాళిక ప్రకారమే ప్రాజెక్టును పూర్తి చేసి కామారెడ్డి రైతుల కలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధే నా ధ్యేయం. విద్య, వైద్యం, సాగునీరు, క్రీడలు, పరిశ్రమలు, మౌలిక వసతులు, యువతకు ఉపాధి, రైతుల సంక్షేమం ప్రతి రంగంలో కామారెడ్డిని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడానికి అహర్నిశలు శ్రమిస్తాను. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తాం" అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు భూమని బాలరాజ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, రెడ్డి నాయక్, రాజా గౌడ్, నౌసిలాల్ నాయక్, నరేందర్ రెడ్డి, అంకం కృష్ణారావు, పండ్ల రాజు, కారంగుల అశోక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి, సుతారి రమేష్, తిరుమల గౌడ్, ఐరేని నర్సయ్య, సత్యం, అన్వర్ అహ్మద్, అంజద్, లడ్డు, వాజిద్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిక్, జావిద్, మాజీద్, మసూద్, యూనిస్, అధికారులు, రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి, మల్లికార్జున్, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

-కళాశాలలకు అవసరమైన వసతులపై ప్రతిపాదనలు అందించాలి
-ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించాలిలి
-కమాన్ పూర్ లో నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలి
-మంథనిలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల తనిఖీ, ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన, కమాన్పూర్ నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-1 ( తెలంగాణ పత్రిక )





ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంథనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తనిఖీ చేసి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, బోధనా పరిస్థితులను పరిశీలించారు. అనంతరం మంథని పట్టణంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఆ తర్వాత కమాన్ పూర్ మండలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కళాశాల యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాలల్లో అదనపు మౌలిక వసతులు అవసరమైతే సంబంధిత ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) తమ పరిధిలోని ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని సక్రమంగా నింపడంలో అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరు నుంచి తప్పనిసరిగా నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించి, నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కమాన్ పూర్ మండలంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్, మిగిలిన రీనోవేషన్, తుదిదశ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలో కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారిసురేష్, మంథని తహసీల్దార్ అరిఫోద్దిన్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, కమాన్ పూర్ తహసీల్దార్ వాసంతి, ఏఈ పి.ఆర్.జగదీష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వి.జి.బి--రాంజీ జీ పథకం రద్దు చేయాలి

-మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి
-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్
-రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లులి

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 1:(తెలంగాణ పత్రిక):-



కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను విరమించి, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వి.జి.బి--రాంజీ జీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూ కేంద్ర కమిటీల పిలుపు మేరకు సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు మిర్యాలగూడ లో నిరసన కార్యక్రమం నిర్వహించిన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఏడాదికి 100 రోజుల ఉపాధిని సమర్థవంతంగా కల్పించాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, కూలీల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రారంభించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రైతుల మెడకు గుదిబండగా మారుతున్నటువంటి డిస్కం లను కూడా పూర్తిగా ఎత్తివేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, తిరుపతి రామ్మూర్తి, కందుకూరి రమేష్ బాబు, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గాదె పద్మమ్మ, గోవిందరెడ్డి, కన్నెకంటి రామకృష్ణ, కంచి కేశవులు, వసుకుల సూర్యం, దేశిరామ్ నాయక్, గోలి వెంకటరెడ్డి,రవి, ఆశీర్వాదం, చారి, రామారావు, పాషా, సైదులు, వెంకన్న, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో చేకూర్తి నవీన్ కూ ఘన సన్మానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 01, తెలంగాణ పత్రిక



వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం కు మీడియా కన్వీనర్ గా కొనసాగుతూ, మున్నూరు కాపు కులానికి చేస్తున్న సేవలను గుర్తించి మున్నూరు కాపు కార్యవర్గం ఆధ్వర్యంలో చేకూర్తి నవీన్ కు శాలువాతో సన్మానించి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రసాదం అందజేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చేకూర్తి నవీన్ మాట్లాడుతూ మున్నూరు కాపు కుల సంఘానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాని రానున్న రోజుల్లో కుల అభివృద్ధికి కుల సంఘానికి సేవ చేస్తానని ఈ సందర్భంగా చేకూర్తి నవీన్ తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో వేములవాడ పట్టణ మున్నూరు కాపు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం కింద

## రూ.337.06 కోట్ల సాయం విడుదల




కొత్తగూడెం జూలై 01 తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులకు ఆర్థిక సాయం అందించింది. జిల్లాలో మొత్తం 1,91,340 మంది రైతులకు రూ.337.06 కోట్లను ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఇప్పటికే 1,78,828 మంది రైతులకు ఎకరానికి రూ.318.42 కోట్ల మేరకు నిధులు విడుదల కాగా, మిగిలిన అర్హులైన రైతులకు కూడా దశలవారీగా సాయం అందజేస్తామని అధికారులు తెలిపారు. 2026 సీజన్‌కు సంబంధించి జూన్ 15 వరకు భూభారతి (RoFR) పట్టాదారులుగా నమోదైన రైతుల వివరాలను పరిగణనలోకి తీసుకుని అర్హులైన వారికి రైతు భరోసా నగదు జమ చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. అలాగే జూన్ 15 నాటికి భూభారతి లేదా పట్టాదారులుగా అర్హత పొందినప్పటికీ ఇప్పటివరకు సాయం అందని రైతుల ఖాతాల్లో జూలై 5లోపు రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

# సీఎం ప్రోగ్రాం ఏర్పాట్లు వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

ఊర్కొండ జూలై 01 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయాన్నీ దర్శించుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జూలై 4న రానున్నారు. బుధవారం రోజు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆలయాన్ని సందర్శించడం జరిగింది. అందులో భాగంగా హెలిపాడ్ స్థలాన్ని మరియు ఆలయ పరిసరాలను పరిశీలించడం జరిగింది. అధికారులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క సీఎం ప్రోగ్రాం ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.శనివారం రోజు భోజనం తర్వాత ఊర్కొండ మండల 160 మంది కాంగ్రెస్ నాయకులతో సీఎం మాట్లాడతారని ఎమ్మెల్యే అన్నారు.ఆలయానికి మంచి తెచ్చే విధంగా కృషి చేస్తున్నామని అధికారులు కూడా అదే పని మీద ఉన్నారని అన్నారు.మండల నాయకులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల అధికారులు, ఆలయ అధికారులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టరేట్ అధికారికి ఎం సి పి ఐ యువినతి



కామారెడ్డి, జులై 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఎం సిపిఐ యుజిల్లా కార్యదర్శి జబ్బర్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రియల్ ఎస్టేట్ మాఫియా ను అరికట్టాలని, గుడిసె వాసులపై పోలీసులు - రెవెన్యూ యంత్రాంగం ను ఉసిగొల్పి ఇండ్ల కూల్చివేత ను ఆపాలని, గుడిసె వాసులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్ ఆసిఫ్ రాజు సత్యం నరసింహులు లింగం అస్మా.పార్వవా తదితరులు పాల్గొన్నారు.

## ఏబీజీ -- రామ్‌జీ చట్టాన్ని అమలు చేయొద్దు

–జిల్లా కలెక్టర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు వినతి



కామారెడ్డి, జూలై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగిస్తూ, ఏబీజీ రామ్‌జీ చట్టాన్ని అమలు చేయవద్దని వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏ ఓ కు వినతిపత్రం . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జులై 1 నుంచి ఏబీజీ -- రామ్‌జీ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించడం వల్ల గ్రామీణ కూలీల ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్షాల పోరాట ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను విరమించుకోవాలని కోరారు. కొత్త చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో తన వాటాను తగ్గిస్తోందని, మిగిలిన భారం రాష్ట్రాలపై పడుతుందని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో ఉపాధి పనులకు పరిమితులు విధించడం, కనీస వేతనాలపై స్పష్టత లేకపోవడం, పని ప్రదేశంలో ఫొటోలు అప్‌లోడ్ చేసినప్పుడే వేతనాలు చెల్లించడం వంటి నిబంధనలు కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తాయని పేర్కొన్నారు. గ్రామపంచాయతీల పాత్రను తగ్గించడం, ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏబీజీ -- రామ్‌జీ చట్టాన్ని అమలు చేయకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రం పంపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింహులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్లే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గృహిణి మృతి

–భర్త పరిస్థితి విషమం

పాపన్నపేట,జూలై 01:(తెలంగాణ పత్రిక):



పాము కాటుకు గురైన దంపతులు చికిత్స పొందుతూ భార్య మృతి చెందగా భర్త పరిస్థితి విషమంగా ఉన్న ఘటన బుధవారం మెదక్ జిల్లా,టేక్మాల్ మండల పరిధిలోని పాపన్నపేట పోలిస్టేషన్ పరిధిలోని బోడగట్టు గ్రామంలో చోటుచేసుకుంది.పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...మల్లయ్య గారి కవిత(35) సంగమేష్ దంపతులు వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు.మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు అందరు కలిసి భోజనాలు ముంగించుకుని ఇంటిలో నిద్రిస్తుండగా భార్యభర్తలు కవిత,సంగమేష్ లకు నల్లకట్ల పాటు కాటు వేయడంతో కుటుంబీకులకు సూచించడం తో కుటింబీకులు వెంటనే పామును గుర్తించి కర్రల సహాయంతో అంతమొందించి,పాము కాటుకు గురైన ఇరువురిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం భార్య కవిత మృతి చెందగా,భర్త సంగమేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపినట్లు కుటింబీకులు చెప్పారు.ఈ విషయమై మృతురాలు మామ దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయం ముట్టడి

కామారెడ్డి ,జూలై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్లోని డీఈఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రైవేటు పాఠశాలలు నోట్ బుక్స్ యూనిఫామ్స్ పేరిట అధిక దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు ఈ విషయంపై గత నెల 17వ తేదీన వినతిపత్రంలో డీఈవోకి తెలియజేసిన డీఈవో ఇప్పటికీ స్పందించకపోవడంతో డిఇఓ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామని తెలియజేశారు ఇప్పటికైనా డీఈవో గారు నిమ్మకు నిరేత్నట్టు ఉండకుండా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో విచ్చలవిడిగా బుక్స్ యూనిఫామ్స్ పేరిట అధిక దోపిడీ జరుగుతుంది. దానిని వెంటనే అరికట్టాలి అని డిమాండ్ చేశారు అలాగే కామారెడ్డి జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా కొన్ని పాఠశాలలు నడిపించడం జరుగుతోంది ఈ విషయంపై కూడా డీఈఓ గారికి జూన్ 17వ తేదీన వినతిపత్రంలో తెలియజేశాము కానీ ఇప్పటికి కూడా ఎవరిపైన చర్యలు తీసుకోలేదు వెంటనే చర్యలు తీసుకోవాలి నేను డిమాండ్ చేశారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమై 20 రోజులు ఏడుస్తా ఉన్నప్పటికీ విద్యార్థిని విద్యార్థులకు యూనిఫార్మ్ అందలేదు వెంటనే విద్యార్థులు విద్యార్థులకు యూనిఫామ్ సందే విధంగా చర్యలు తీసుకోవాలి అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలికవస్తులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు వెంటనే ఆ ఇబ్బందులను తొలగిపోయేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ గారిని డిమాండ్ చేయడం జరుగుతుంది లేనియెడల తదుపరి కొద్ది రోజులలో 1000 మంది విద్యార్థులతో డీఈఓ కార్యాలయాన్ని మళ్లీ ముట్టడించే వరకు టీజీవీపీ ఊరుకోదని డిమాండ్ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్ మరియు అజయ్ ప్రణయ్ నవీన్ యోగేష్ అక్షయ్ కార్తీక్ సందీప్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన ఎన్నికల సంఘం అదనపు చీఫ్

ఖమ్మం ప్రతినిధి: జులై 1 తెలంగాణ పత్రిక



కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్‌ను బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి తనిఖీ చేశారు. గోడౌన్‌లో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాలు భద్రపరిచిన గదుల సీల్స్‌ను పరిశీలించారు. గోడౌన్ భద్రతకు సంబంధించిన నమోదు పుస్తకాన్ని (సెక్యూరిటీ రిజిస్టర్) తనిఖీ చేసి, విధి నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గోడౌన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, 24 గంటల పాటు నిఘా వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన ఫైర్ అలారం, అగ్నిమాపక యంత్రాల పనితీరు, వాటి నిర్వహణ పరిస్థితిని పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పరిశీలిస్తూ, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సెక్యూరిటీ గార్డులు, ఎన్నికల శాఖ అధికారులకు తెలిపారు. ఈ తనిఖీలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు, తదితరులు వున్నారు.

## నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలి

–కామారెడ్డి కలెక్టర్ కుసిపిఐ వామపక్షాల వినతి

కామారెడ్డి ,జూలై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ వామపక్షాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్య దర్శి వర్గ సభ్యురాలు పి. పద్మ గారు మరియు కామారెడ్డి జిల్లా సమితి సభ్యులు అనంతరం ఆమె మాట్లాడుతూ పెరిగిన ధరలను తగ్గించాలని అదేవిధంగా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అదేవిధంగా ఐదు లక్షల ఇండ్లలోను తక్షణమే జిల్లాలో అందరికీ అందే విధంగా చూడాలని ఆమె అన్నారు రైతులకు ఎరువులను అందించాలని రైతు ఎరువులను యూరియా అందుబాటులో అందే విధంగా చూడాలని అదేవిధంగా ప్రతి పౌరునికి ఓటు హక్కును వినియోగించే విధంగా ప్రభుత్వమే పగడ్బందీగా సర్వే నిర్వహించాలని నిరుపేదలకు ఎన్నికల్లో ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను ఇంటి నిర్మాణం. బ్యాంకు లోన్ మరియు పెంచిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ నిత్యవసర ధరలను తగ్గించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని రైతులకు ఉచితంగా ఎరువులు రైతుబంధు మరియు పెన్షన్లు రేషన్ కార్డులు ఆసరా పింఛన్లను పగడ్బందీ అమలు చేయాలని అదేవిధంగా కార్మిక రంగానికి అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్ళడం జరిగిందని ఆమె అన్నారు ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరణను మానుకోవాలని పేద ప్రజలకు విద్యార్థు కాలేజీలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి.పద్మ కామారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ మరియు జిల్లా సహాయ కార్యదర్శి దుబాస్ రాములు రాజమణి దేవయ్య ప్రవీణ్ ప్రమీల అశోక్ శ్రీనివాస్ రఫిక్ గంగమణి రాజేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింధు జలాల వివాదం.. ఏకపక్ష చర్యలు వద్దంటూ భారత్‌కు పాక్ హెచ్చరిక

సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని పాకిస్థాన్ భారత్‌ను హెచ్చరించింది. ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ఈ ఒప్పందం అత్యంత కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన ఒక సదస్సులో పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. సింధు జలాల ఒప్పందం సక్రమంగా అమలు కాకపోతే, అంతర్జాతీయ వ్యవస్థల మనుగడే ప్రశ్నార్థకమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. "సింధు జలాల ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం సాధ్యం కాదు. నీటిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదు" అని ఇషాక్ దార్ పేర్కొన్నారు. సింధు నది పాకిస్థాన్‌కు జీవనాధారమని అభివర్ణించిన బిలావల్ భుట్టో, తమ నీటి హక్కులకు భంగం కలిగిస్తే జాతీయ స్థాయిలో తీవ్ర నిరసనలు ఎదురవుతాయని హెచ్చరించారు. నదీ జలాలను ఆయుధాలుగా మలచుకోకుండా కట్టడి చేసేందుకు సరికొత్త అంతర్జాతీయ ఒప్పందం అవసరమని ఆయన ప్రతిపాది ంచారు. 2025 ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల హస్తం ఉందని భారత్ ఆరోపించగా, పాక్ ఆ వ్యాఖ్యలను ఖండించింది. అయితే, సీమాంతర ఉగ్రవాదాన్ని పూర్తిగా అరికట్టే వరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదని భారత్ తన పట్టును స్పష్టం చేస్తోంది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం, ఇరు దేశాల మధ్య పలు యుద్ధాలు సంభవించినప్పటికీ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ఒప్పందం నిబంధనల ప్రకారం రావి, సట్లెజ్, బియాస్ నదులపై భారత్‌కు.. సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు సర్వ హక్కులు కల్పించారు.

## పాలనపై చర్చకు సిద్ధం.. తేదీ చెప్పండి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రస్తుత పాలన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఆయన ప్రకటించారు. ఈ చర్చకు సంబంధించిన తేదీ, సమయాన్ని ఖరారు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గడువులో సగం కాలం పూర్తయినా, చెప్పుకోవడానికి ఒక్క విజయం కూడా లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో వరి సాగు 2014-15 నాటికి ఉన్న 26 లక్షల హెక్టార్ల నుంచి, పాలన ముగిసే సమయానికి 59 లక్షల హెక్టార్లకు పెరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి గత ప్రభుత్వంపై నిందలు వేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. తాము అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ. 3.5 లక్షల కోట్లు మాత్రమేనని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి 72 సార్లు ఢిల్లీ పర్యటనలు ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు.

## కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ..

ఆమె ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు అందాయి. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ అభ్యంతరాలను ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు వ్యక్తం చేశారు. గతంలో 'తెలంగాణ రాష్ట్ర సమితి'గా ఉన్న తమ పార్టీ పేరును ఇది పోలి ఉండటం వల్ల ప్రజల్లో గందరగోళం తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు అభ్యంతరాలపై కవిత పార్టీ ప్రతినిధులు ఈసీకి వివరణ ఇచ్చారని, మిగిలిన వాటికి కూడా సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. తెలంగాణ ఉద్యమంలో 'టీఆర్ఎస్' కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 2026 ఏప్రిల్ నెలాఖరులో కవిత తన నూతన పార్టీని ప్రకటించిన సమయంలో, ఈ పేరుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. అనంతరం, ఈసీఐ అభ్యంతరాల స్వీకరణకు 30 రోజుల గడువు ఇచ్చింది. జూన్ నెలలో బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు, సోలాపూర్‌కు చెందిన మరో సంస్థ కూడా ఇదే తరహా పేరు కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం అందిన అన్ని అభ్యంతరాలను, వాటికి లభించిన వివరణలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రాజకీయ పార్టీల పేర్లు, గుర్తుల నిబంధనలకు అనుగుణంగా, ఓటర్లలో ఎలాంటి అయోమయం లేకుండా చూసేందుకు సమీక్ష నిర్వహించిన తర్వాతే ఈసీ తన తుది నిర్ణయాన్ని ప్రకటించనుంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143